VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

టెలిఫోన్ 204478

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
ఒకసంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

గుణము లక్షలాదులు సద్వినియోగించు పొడుపు
సంజీవ్ గోదు పండ్ల పొడి
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అతిమధుర్ నరముల బలవృద్ధి టానిక్
ఉజాలా ఆరోగ్యమును వృద్ధిపరచును
మా ఏజెంట్లుగా నుండుట మీ కష్టమేనా!!

సంపుటి 24 సంచిక 101 | విజయవాడ 17-7-74 బుధవారం | 4 పేజీలు 18 పైసలు

ఇతిలోకం

"ఈరోజుల్లో పోలీసుదాడులు నల్లమందు, గంజాయికోసం కాదండీ. నబ్బులకోసం."

రాష్ట్రపతి ఎన్నిక కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 16

ఆగస్టు 17 న జరుగనున్న రాష్ట్రపతి ఎన్నికల కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ నేడు ప్రకటించింది. ఈ కార్యక్రమం ప్రకారం జులై 30 వ తేదీ లోపల నామినేషన్ వేయవచ్చు. మరుసటిరోజు పరిశీలన జరుగుతుంది. ఆగస్టు 2 వ తేదీలోపల నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు.

రాజ్యసభ సెక్రటరీ జనరల్ శ్రీ యస్. యం. జెనర్జీని రిటర్నింగ్ ఆఫీసరుగానూ, అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసరుగా రాజ్యసభ డాయిందు సెక్రటరీ భలేరావును ఎన్నికల కమిషన్ నియమించింది.

ముస్లిమ్‌లీగ్ నాయకుని నిర్బంధం

కొచ్చిన్, జులై 16

రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి తమ పార్టీ యింకా ఏ నిర్ణయానికి రాలేదని ముస్లిమ్‌లీగ్ అధ్యక్షుడు ఇబ్రహీంసులేమాన్ సైట్ నేడు యు. యన్. ఐ. విలేకరితో అన్నాడు.

ఆర్డినెన్సు రద్దుకై డిమాండ్

రక్షణశాఖ ఉద్యోగుల ఫెడరేషన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 16

ఇటీవల కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సును ఉపసంహరించుకో వలసిందిగా అఖిల భారత రక్షణశాఖ ఉద్యోగుల సమాఖ్య నేడు డిమాండ్ చేసింది.

ఆర్డినెన్సును చట్టంగా మార్చేందుకు ప్రభుత్వం జరిగినట్లయితే క్రీడ పరిణామాలు సంభవించగలవని ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎమ్. జెర్జీ, సహాయ కార్యదర్శి శ్రీ కె. జి. శ్రీవాస్తవా ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో యీ ఆర్డినెన్సుపైచర్చ జరిగే సందర్భంలో యితర కేంద్ర ప్రభుత్వోద్యోగుల ట్రేడ్ యూనియన్ల సహకారంతో ఫెడరేషన్ ప్రదర్శన జరుపుకుంటున్నారు

కంటెనీ డివిజెంట్ పై జారీ చేసిన ఆర్డినెన్సును ఏట్టుబడిదారులకు ప్రయోజనం కలిగించేలా సవరించబడాన్ని ఆ ప్రకటనలో గర్హించారు.

ప్రధాని భోపాల్ రాక

భోపాల్, జులై 16

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, యీ రోజు ఉదయం యిక్కడకు చేరుకున్నారు. ఆమెతోపాటు కేంద్రమంత్రులు శ్రీయుతులు సుబ్రహ్మణ్యం, ఎ. పి. షిండే లున్నారు. వైశాఖ విమానాశ్రయంలో గవర్నర్ సత్యనారాయణసిన్హా, ముఖ్యమంత్రి పి. సి. సేథీ, యితర ముఖ్యులు ఆమెకు స్వాగతం చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకరదయాళ్ శర్మకూడా విమానాశ్రయానికి హాజరయ్యారు. ప్రధాని రాజ్‌భవనానికు వెళ్లారు.

భారత ప్రతినిధివర్గం వెళ్లేడ్ రాక

బెల్‌గ్రేడ్, జులై 14

భారత పరిశ్రమోత్పత్తి శాఖ ప్రతినిధి వర్గం పనిచేస్తుంటే చేరుకుంది పరిశ్రమోత్పత్తి శాఖ మంత్రి శ్రీ కె. దామోదరన్ పిల్లై ఈ ప్రతినిధివర్గం యుగోస్లావియాలో వారం రోజులపాటు పర్యటిస్తుంది.

సైప్రస్ స్వాతంత్ర్య పోరాటానికితోడ్పాటు

అగ్ర రాజ్యాలకు, మిత్ర దేశాలకు మకారియోస్ విజ్ఞప్తి

ఎర్ ఆఫీస్, జులై 16

స్వాతంత్ర్యం, సర్వతంత్ర స్వతంత్రప్రతిపత్తి, ప్రజాతంత్ర హక్కులకోసం, గ్రీక్ నియంతృత్వానికి లొంగిపోకుండా పుండేందుకు సైప్రస్ ప్రజలు కొనసాగిస్తున్న పోరాటాన్ని బలపరచవలసిందిగా అగ్ర రాజ్యాలకు, అన్ని మిత్రదేశాలకు, శాంతికాముకులైన అన్ని దేశాల ప్రజలకు అధ్యక్షుడు మకారియోస్ చేసిన విజ్ఞప్తిని, స్వతంత్ర సైప్రస్ రేడియో ప్రసారం చెయ్యగా, యిక్కడ మానిటర్ చెయ్యబడింది.

సాఫోస్‌లో యిప్పటికి తన అనుయాయులు అధీనంలోవున్న గ్రీక్ భాషా రేడియో కేంద్రం లుండి మకారియోస్ ఇంగ్లీషులో పై విజ్ఞప్తి చేశారు.

సైప్రస్ దీవిలోని దక్షిణ ప్రాంతంలో వున్న రెండవ పెద్దపట్టణం యిప్పటికీ మకారియోస్ అనుకూల సాయుధ దళాల చేతిలోనే వున్నట్లు ఆ రేడియో తెలిపింది.

టాస్ ప్రకటన

నూస్కో, జులై 15

సైప్రస్‌ను విభజించి, నాటోకూటమి స్థావరంగా జరపేందుకై సైప్రస్‌లోని అభివృద్ధి విరోధక శక్తులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నాయని నేడు టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

సైప్రస్ దీవిని విభజించి, దానిని నాటో స్థావరంగా తయారు చెయ్యడమే సైప్రస్‌లో పాలనస్థులు అధికారాన్ని హస్తగతం చేసుకోడానికై అభివృద్ధి విరోధక శక్తులు, వారి ప్రధాన సలహాదారులు కొనసాగించిన కార్యకలాపాలలోని ప్రధాన ఉద్దేశమని తెలిసింది.

సైప్రస్ పరిణామంపై వార్తా సంస్థలు అందజేసిన రిపోర్టులు ఆధారంగా న్యూయార్క్ టైమ్ లైన్‌తో అక్కడనుండి పంపిన డిస్పాచ్‌లలోటాస్ వార్తాసంస్థ పై వ్యాఖ్యానం చేసింది.

సైప్రస్ దీవి పై గ్రీక్, టర్కీల మధ్య మామూలు సంబంధాలు నెలకొల్పేందుకై యిటీవల తిరిగి ప్రారంభించబడిన చర్చలను వ్యతిరేకించిన శక్తులే యీ కుట్ర జరిపాయని టాస్ తెలిపింది. నాటో సైనిక కూటమితోను, దాని రహస్య కార్యకలాపాలతోను సంబంధాలున్న శక్తులే మకారియోస్ ప్రభుత్వాన్ని కూలదోయాలని నిర్ణయించుకున్నాయనికూడా తెలిపింది.

సైప్రస్‌లో నాటోకూటమి స్థావరాన్ని నెలకొల్పే పరిస్థితి కలదనీ, దానిపై అందోళన వ్యక్తంచేస్తూను సోవియట్ యూనియన్ బాలకాలం క్రిందటే ప్రకటించింది

ఐరాస ప్రతినిధి వ్యాఖ్య

సైప్రస్ ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత, అధ్యక్షుడు మకారియోస్ ఏమయ్యారో తమకుసమాచారం అందలేదని ఐరాస ప్రతినిధి నేడు ప్రకటించారు.

మకారియోస్ సైప్రస్‌లోని ఐరాస శాంతి రక్షణదళం రక్షణ కోరినట్లు వార్తలు వచ్చాయని, కాని ఆ వార్తలు యింతవరకు ధృవీకరింపబడలేదనీ, ఐరాస దళ నాయకుడు మేజర్‌జనరల్ డి. ప్రేమచంద్ (భారత్)వద్ద నుండి నిన్న మధ్యాహ్నానికి ఒక్క సారి సమాచారం అందిందని అన్నాడు.

ఐరాసలో టర్కీ ప్రతినిధి ప్రకటన

సైప్రస్‌లో కొత్తగా ఏర్పడినప్రభుత్వం గ్రీస్‌తో ఏకీభావం ప్రకటించినట్లయితే, అప్పుడు ప్రమాదకర పరిస్థితి ప్రారంభం అవుతుందని ఐరాసలో టర్కీ ప్రతినిధి ఉస్మాన్ ఓల్కే తెలియజేశారు.

అంకారా నుండి తనకు ఎట్టి సమాచారం అందక పోయినప్పటికీ యీ తిరుగుబాటుతో అక్కడి టర్కీ ప్రజలకు సంబంధం లేనంతవరకు, అక్కడి టర్కిష్ ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ఎట్టి నష్టం సంభవించనంతవరకు సైప్రస్ తిరుగుబాటుపై భద్రతా సమితి సమావేశమై చర్చించవలసిన ఆవశ్యకత లేదని భావిస్తున్నట్లు తెలిపాడు.

సైప్రస్‌లో నాటోకూటమి స్థావరాన్ని నెలకొల్పే పరిస్థితి కలదనీ, దానిపై అందోళన వ్యక్తంచేస్తూను సోవియట్ యూనియన్ బాలకాలం క్రిందటే ప్రకటించింది

ఐరాస ప్రతినిధి వ్యాఖ్య

సైప్రస్ ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత, అధ్యక్షుడు మకారియోస్ ఏమయ్యారో తమకుసమాచారం అందలేదని ఐరాస ప్రతినిధి నేడు ప్రకటించారు.

మకారియోస్ సైప్రస్‌లోని ఐరాస శాంతి రక్షణదళం రక్షణ కోరినట్లు వార్తలు వచ్చాయని, కాని ఆ వార్తలు యింతవరకు ధృవీకరింపబడలేదనీ, ఐరాస దళ నాయకుడు మేజర్‌జనరల్ డి. ప్రేమచంద్ (భారత్)వద్ద నుండి నిన్న మధ్యాహ్నానికి ఒక్కసారి సమాచారం అందిందని అన్నాడు.

అమెరికా ప్రకటన

సైప్రస్ స్వాతంత్ర్యానికి తన సద్దతు వుంటుందని అమెరికా నేడు పునరుద్ఘాటించింది.

సైప్రస్ స్వాతంత్ర్యాన్ని, భౌగోళిక సమగ్రతను, రాజ్యాంగపరమైన ఏర్పాట్లను బలపరచడమే అమెరికా విధానమనీ, యితర దేశాలు కూడా అదే విధానాన్ని బలపరచాలనీ అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ అధ్యక్షతన సైప్రస్ సమస్యపై జరిగిన విదేశాంగ శాఖ సమావేశం అనంతరం, విదేశాంగశాఖ ప్రతినిధి తెలియజేశారు.

తిరుగుబాటులో విదేశీ జోక్యం ఉందా అన్న ప్రశ్నకు ఆ ప్రతినిధి సమాధానం యివ్వడానికి నిరాకరించాడు.

తిరుగుబాటులో మకారియోస్ తప్పిపోయారో లేదో తెలియదని అన్నారు

నేటి ఉదయం వాషింగ్టన్‌లోని సైప్రస్ రాయబారి నికోస్‌డిమిట్రియస్ కిసింజర్ కొత్కైపై, అయనను కలుసుకున్నారు.

నేటి మధ్యాహ్నం విరామ సమయంలో డాక్టర్ కిసింజర్‌తో సోవియట్ రాయబారి అనతోలీడోబ్రినిన్ సైప్రస్ పరిణామాలపై

(మిగతా 2 వ పేజీలో)

బిటన్‌తో సంయుక్త జోక్యం

టర్కీ ప్రతిపాదన

అంకారా, జులై 11

సైప్రస్‌లో బ్రిటన్‌తో కలిసి టర్కీ సంయుక్త చర్య తీసుకోవాలని వాంఛిస్తున్నట్లు, టర్కీ నేడు ఒక ప్రకటన చేసింది.

నిన్న సైప్రస్‌లో జరిగిన తిరుగుబాటుపై టర్కీ, బ్రిటన్‌తో సమాలోచనలు జరిపేందుకు చర్చిస్తున్నట్లు యిటీవల మంత్రివర్గం, పైవికారాధికారులు పలుసార్లు సమావేశాలు జరిపిన అనంతరం, నేడూరాత్రి మంత్రి ఓర్హాన్ బర్గిట్ చెప్పారు.

సైప్రస్ దేశాన్ని ఎన్నాళ్లు చేసిన సంప్రదింపుల 1960 వ సంవత్సరంలో బ్రిటన్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలోనిహామీలమేరకు బ్రిటిష్ ప్రభుత్వం యెడల టర్కీ కొన్ని డిమాండ్లు పెడుతుందని అయన అన్నారు.

సైప్రస్ దీవిలో యథాతథ స్థితిని నెలకొల్పేందుకు జోక్యం చేసుకునేందుకు టర్కీ, గ్రీసులకు బ్రిటన్ ఆ ఒప్పందం ప్రకారం హక్కు కలగచేసింది.

సంయుక్త చర్యకు బ్రిటన్ నిరాకరించినా, 1960 ఒప్పందం మేరకు జోక్యం చేసుకోడానికి టర్కీకి హక్కు వుందని ఆయన అన్నారు.

ఆహార కార్పొరేషన్‌పై శాసనసభలో విమర్శ

హైదరాబాదు, జులై 16

భారత ఆహార కార్పొరేషన్ నిర్వహణ నిధి శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో కూడా తిరిగి విమర్శకు గురైంది.

శ్రీ పి. శ్రీరామమూర్తి, శ్రీ సిహెచ్. పద్మనాభనాయుడుల ప్రశ్నకు ముఖ్యమంత్రి సరిపాలనా శాఖ మంత్రి శ్రీ బల్లా సుబ్బరాయుడు ముఖ్యమంత్రితరపున సమాధానమిస్తూ సేకరణ ధరను, బోనస్ ధరను మార్చ వున్నదా లేదా? ఆహారకార్పొరేషన్ రవాణా, నిల్వల వర్జీలు, లాభాలు, రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా ఖర్చులు, అమ్మకంపన్ను, బర్నోదర పన్ను, రిజైర్డ్ లాభాలు మొత్తం వున్నాయన్నాడు.

రాన్యంపై పన్నుతో సహా, కొత్త పన్నూ ఖరీదు, అమ్మకంపన్ను మినహాయించి ఆహారకార్పొరేషన్ క్రింది ధరల ప్రకారం బియ్యం సేకరిస్తున్నదని మంత్రివివరించారు.

ఐ. ఇ ట 1971 రకం సేకరణధర రు. 132.20, విడుదలధర రు. 130.3, మసూరి, హంస, జగన్నాథ, జి. ఇ. బి 24 రకం సేకరణధర రు. 119.99, విడుదల ధర రు. 147.18. "జయ" రకం సేకరణధర రు 109.31 విడుదల ధర రు. 132.12

క్వింటాలుకు రు. 7 రిజైర్ వ్యాపారునికి లాభం వుంటుంది.

రాష్ట్రావిరోధ పరిమితమైన బియ్యం అమ్మకంపై ప్రభుత్వం పన్ను ఎందుకు వసూలుచేయాలి? ఆహార కార్పొరేషన్ అంత పెద్ద లాభం ఎలా తీసుకొంటుంది? అని శ్రీ పంకా సత్యనారాయణ, శ్రీ ఎ. శ్రీరాములు ప్రశ్నించారు. అది లాభం కాదని, యితర ఖర్చులపై తీసుకొనే మొత్తం మాత్రమేనని మంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని యిటీవల సేకరించిన బియ్యం నేరుగా మిల్లర్ల నుండి సేకరించి అనవసర ఖర్చులు వసూలు చేయకుండానే చౌక డిపోలకు విడుదల చేసినట్లు శ్రీ శ్రీకృష్ణకు చెప్పారు.

భారత అర్మీ మాజీ సైనికుల్ గౌరవార్థం జులై 15న తంతి తపాలా శాఖ విడుదలచేసిన రూపాయి తపాలాబిళ్ళ

ఫకృద్దీన్ చండీఘర్ రాక

చండీఘర్, జులై 16

రాష్ట్రపతిపదవికి పోటీపడ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ యీ రోజు ఉదయం యిక్కడకు చేరుకున్నారు.

ఆయన పంజాబ్, హరియానాల శాసన సభ్యులను కలుసుకుంటారు.

మంత్రుల సంతకాలతో మాత్రమే పత్రాలు

శాసనసభలో స్పీకర్ రూలింగ్

హైదరాబాద్, జులై 16

తత్సంబంధమైన మంత్రుల సంతకాలు జరగకుండా ఎలాంటి పత్రాలను సభాపీఠం మీదకు తీసుకోవద్దని ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభాధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి నూచించారు.

శ్రీయుతులు శ్రీనివాసులురెడ్డి, సి.పి.ఐ. రావుల పాయింట్ అఫ్ ఆర్డర్‌పై అయన రూలింగ్ యిస్తూ గతంలో రూలింగ్ యిచ్చి నప్పటికీ, యిప్పటికీ మంత్రుల సంతకాలు లేకుండానే పత్రాలు పేడికమీరుకొస్తున్నాయన్నారు.

అలాంటి పత్రాలుగానీ, ప్రకటనలుగానీ మంత్రుల సంతకాలతో మాత్రమే రావాలనీ, వారి తరపున ఎవరికారి సంతకం చేయరాదనీ అన్నారు.

పోలీసు రాజ్యంగా ఆంధ్రప్రదేశ్ : శాసనసభలో శ్రీ రజబలివిమర్శ

హైదరాబాద్, జులై 16

మంత్రివర్గంలోని వ్యూహర్ దాదాలుగల రూపాస్వామ్యవర్గాల వత్తిడితో ఆంధ్రదేశం పోలీసు రాజ్యంగా మారుతున్నదని కమ్యూనిస్టునేత ఉప నాయకులు శ్రీ రజబలి నేడు శాసనసభలో విమర్శించారు.

పోలీసు శాఖతోసహా అయిదు శాఖల పద్దులపై చర్చను ముగిస్తూ మన రాష్ట్రంలోని అనేక గ్రామాల పరిస్థితులను, సంఘటనలను ఒకసారి పరిశీలిస్తే యిది పోలీసుల రాజ్యం అని అనుకోవలసివస్తుందని దీనికి కారణమేమ రుజువులు, ఉదాహరణలు ఎన్నో వున్నాయని శ్రీ రజబలి అన్నారు.

ముఖ్యంగా పరిశీలనలో ధనాఢ్యవర్గాల పేర ప్రజానీకంపై దాడులకు పోలీసులు వత్తాసు యిస్తున్నట్లు తెలిపారు.

శ్రీ వెంగళరావు పోలీసు మంత్రిగా

(మిగతా 8 వ పేజీలో)

హరిజనుడి హత్యపై దర్యాప్తు

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 16

అమ్మూం జిల్లా దెందుకూరు గ్రామంలో హరిజన యువకుడి హత్యపై పౌర విరోధక శాఖ గూఢచారితో దర్యాప్తు జరిపిస్తున్నామని ముఖ్యమంత్రి నేడు శాసనసభలో చెప్పారు.

అమ్మూనిస్టు సభ్యులు శ్రీ రజబలీ, శ్రీ రామకర్మ ప్రదేశ్ పెట్టిన వాయిదా తీర్మానానికి అయన సమాధానమిచ్చారు. హత్య చేయబడిన ఏసు శవం రైలుకట్ట సమీపంలో దొరికింది. అతను గాయాలవల్ల చనిపోయి నట్లు శవపరీక్షలో తేలిందని ముఖ్యమంత్రి చెప్పారు.

అంతకుముందు శ్రీ రజబ్‌అలీ ప్రసంగించారు. పాలేరుగా పనిచేస్తున్న హరిజన యువకుడి రాత్రిపూట తుంపేసి, రైలు ప్రమాదంలో చనిపోయాడని భ్రమ కలిగించడానికి రైలుకట్టదగ్గర పడేశారు. అ విధంగ తుడ్జి పెట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారు. పోలీసు సిబ్బంది అమ్మంపాలెంలో ఇలా ఒక హరిజనుడ్ని హత్యచేశారు. పోలీసులు పూర్తిగా ధనిక వర్గాలకు వత్తాసుగా పనిచేస్తున్నారు" అని విమర్శించారు.

కార్పొరేటర్ తాకూర్ అరెస్టు

పాట్నా జులై 16

ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ కర్పూరీ ఠాకూర్‌ను గతరాత్రి దుర్గావర్గ అంతరంగిక భద్రతా చట్టంక్రింద అరెస్టుచేసినట్లు పాట్నా ప్రకటన నేడు తెలిపింది.

శాసనసభకు రాజీనామాచేసిన పార్టీ నాయకుడు బాబూలాల్ శాస్త్రి కూడా ముజఫర్‌పూర్‌లో అరెస్టుచేశారు

సహకార సంఘాల చట్టానికి సవరణ

శాసనసభలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, జులై 16

సహకార సంఘాల్లోని లొసుగులను తొలగించి, ఎన్నికల పద్ధతి మార్పుచేయడానికి సహకారసంఘాల చట్టానికి సవరణ తెచ్చే విషయమై పరిశీలిస్తున్నట్లు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సహకార శాఖమంత్రి శ్రీ జక్కిన సుబ్బారావు తెలిపారు.

సవరణ ఆమోదించిన తరువాతనే సహకారసంఘాల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు

శ్రీ కొండా లక్ష్మణ్ ప్రశ్నకు సమాధానం చెబుతూ 6 రాష్ట్ర స్థాయిసంస్థలతో పాటు 44 రాష్ట్రస్థాయి స్పెషల్ ఆడిటర్ల పానలో వున్నాయని తెల్పారు.

ప్రస్తుతమున్న చట్టంప్రకారం సభ్యుల సంఖ్యనుబట్టి జనరల్ బాడీసభ్యులను కాన్స్టిట్యూషన్‌గా విభజించే అవకాశం కలదని తెల్పారు. కాన్స్టిట్యూషన్సును ఆయా ప్రాంతాలలోనే ఇతర ప్రాతిపదికలపై విభజించేందుకు వీలుగా చట్టాన్ని సవరించాలని సహకార సంఘాల రిజిస్ట్రార్ సూచిస్తూ తెలియచేశారని, ఆ ప్రతిపాదన పరిశీలనలో వుందని తెలిపారు.

అవకతవకలపైన, విధుల దుర్వినియోగంపైనా విచారణ పూర్తి అయ్యాక, చట్టాన్ని సక్రమంగా సవరించిన తరువాత ఎన్నికలు జరిపాలని శ్రీవేములవాడ శ్రీకృష్ణ కోరారు.

రాష్ట్ర స్థాయి సహకార సంస్థల మాజీ చైర్మన్ల సమస్యలు, వారు సమూహ భత్యాల క్రింద అప్పులపట్టిన మొత్తాలను తెలపాలని శ్రీ పరకాల సత్యనారాయణ కోరారు.

ఈ చర్చలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు జోక్యం చేసుకొని వారు మంత్రులకంటే ఎక్కువ అప్పులు చేశారని అన్నారు.

మంత్రి ఇచ్చిన చాలా పెద్ద జాబితా అని చెప్పగా స్పీకర్ జోక్యం చేసుకొని కొన్ని ఉదాహరణలు చెప్పాలని తెలపమన్నారు.

అప్పులు మంత్రి ప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ మార్కెటింగ్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరెడ్డి రు. 3,59,558, ప్రదేశ్ ఎపెక్స్ బ్యాంక్ చైర్మన్ శ్రీ కాసు వెంకటరెడ్డి రు 4,66864. హైదరాబాద్ హ్యాండ్ లూమ్సు చైర్మన్ శ్రీ కొండా లక్ష్మణ్ రు. 1,84,548, ప్రదేశ్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ చైర్మన్ రు. 1,160.41 లు. అప్పు చేశారని తెలిపారు.

శ్రీ యమ్ నాగిరెడ్డి అడిగిన మరో ప్రశ్నకు సమాధానంచెబుతూ, తిరువనంతపురం కోఆపరేటివ్ స్టోర్సు మూసివేయబడిందని, అది రద్దు అయ్యే దశలో వుందని అన్నారు.

ఇందుకు కారణాలను వివరిస్తూ, చాలా కాలం నుండి ఈ స్టోర్సు నష్టంలో నడుస్తున్నదని తెలిపారు. నిల్వలపై దుర్వినియోగాలవల్ల స్టోర్సు లిక్విడేట్ చేయడంవల్ల స్టోర్సు వ్యవహారాల్లో మేనేజిమెంటు ఆసక్తి చూపలేదని తెలిపారు.

అవినీతికి పాల్పడిన రోడ్డురవాణా అధికారుల సస్పెన్షన్

శాసనసభలో మంత్రి వివరణ

హైదరాబాద్, జులై 16

1971 సెప్టెంబరులో విజయవాడలో జరిగిన రద్దు వేలంపాటలో అవినీతి పాల్పడ్డారని ఆరోపణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్పొరేషన్ అధికారులు 7 గురిని సస్పెండ్ చేసినట్లు, మరికొందరిని దూర ప్రాంతాలకు బదిలీ చేసినట్లు నేడు శాసన సభలో రవాణా శాఖమంత్రి శ్రీ చొక్కారావు తెలియజేశారు

7 ఉన్నుల అల్యూమినియం, 60 ఉన్నుల స్ప్రింగ్‌స్టీల్ రద్దు వేలంపాట జరిగినట్లు రికార్డులలో చూపగా, పై అధికారులు అనుమానించి విచారించగా 18 ఉన్నుల అల్యూమినియం, 70 ఉన్నుల స్ప్రింగ్ స్టీలు వేలంలో అమ్మినట్లు వెల్లడైంది.

ఈ విషయాన్ని శ్రీమతి ఈశ్వరీబాయి శాసనసభలో ప్రశ్నించారు.

నల్లడబ్బు - దొంగనిల్వలు

బొంబాయి జులై 16

కొత్తగా ప్రభుత్వం ద్రవ్యోల్బణ నిరోధక చర్యలు తీసుకోనున్నందున గుత్తవర్తకం జరిగిన వ్యాపారస్థులు, ఉత్పత్తిదారులు తమ సరకులను పెద్దయెత్తున దొంగ నిల్వలను చేయడం ప్రారంభించారు

ప్రభుత్వం ఎట్టి చర్యలైనా తీసుకోకోయే ముందే అన్ని రకాల వస్తువులను సేకరించడం ప్రారంభించారు. ఎస్టేట్లకు, పిలుపైన కోహాలకు వారు ఇంకా ఎక్కువ ప్రాధాన్యం యిస్తున్నప్పటికీ అత్యవసర పదార్థాలకు కూడా యిస్తున్నారు అధిక ప్రాధాన్యం యిస్తున్నారు.

ఇటువంటి వాటిలో ఆహారధాన్యాలు, నూనెలు, వనస్పతి, వంటదార, కిరసనాయిలు, పాలపొడి, సబ్బులు, బట్టలు, కాగు ఆహారం వున్నాయి

మొత్తం సేకరణ, ఆహారధాన్యాలవంటివి కార్యక్రమాలు గుప్తధనం మూలంగా హఠాత్తుగా విరమిస్తాయి. కొత్తగా చమట్టిన గోధుమ సేకరణ విధానం కూడా ఆలస్యమౌతోంది.

"ఉన్నులో కొద్దీ గుప్తధనం కలిగిన ఆహార ధాన్యాల వ్యాపారస్థులు నిల్వలను దాచేయడానికి ఆ గుప్తధనాన్ని రైతులను అందజేసినందుకుగాను ఎంతైనా అధికంగా నీయులు! 6 మిలియన్ ఉన్నులు సేకరించవలసి ఉండగా 2 మిలియన్ ఉన్నుల కంటె ఎక్కువ ప్రభుత్వం సేకరించడ పోవడంలో ఆశ్చర్యమేమీ లేదు.

నూనెలు, వనస్పతిలో ఈ గుప్తధనం మూలంగా 'గందరగోళం' ఎర్పడుతున్నది. ఈ సంవత్సరం వేరుశనగ పంట ఎక్కువగా ఉన్నప్పటికీ, వేరుశనగ నూనెధాన్యాలు కొరతగావుంది. వనస్పతి ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తి అపసేవినప్పటికీ, రహస్యంగా మార్కెట్ ఉత్పత్తి జరుగుతూనేవుంది. అయితే బ్లాక్ మార్కెట్‌లో మాత్రం హెచ్చుగా దొరకుతుంది.

వంటదార ధర పెరుగుతూన్నందున అది కూడా దొంగనిల్వల పట్టీలో చేరుతున్నది. వంటదారపైన గుప్తధన ప్రభావం ఎంత ఉన్నదంటే ఉత్పత్తి అధికమవుతున్నప్పటికీ అదికమవుతున్న ధరలు మాత్రం తగ్గుముఖం పట్టడంలేదు.

దాదాపు ఏడాదిగా మూలంగానే కిరసనాయిలు కొరత ఏర్పడింది. పాల పదార్థాలు, కాగు ఆహారాలు కూడా నిల్వచేస్తున్నారు

ఈ మధ్యన ఈ పట్టీలోకి కొత్తగా చేరింది సబ్బులు. వీటి కొరతకు కారణం ఉత్పత్తి తగ్గి పోవడమేకాక, బ్లాక్ మార్కెట్ దాడు కూడా. దొంగరవాణా అవుతున్న విదేశీ బట్టలు స్వదేశీపరిశ్రమకు పెద్దదెబ్బగా తయారవుతున్నాయి.

స్టీలు ఉత్పత్తులు, కాగితం, రసాయనాలు, మందులు, ఇతర ముడిపదార్థాలపై కూడా గుప్తధనం తన ప్రభావాన్ని చూపుతున్నది.

ప్రావిడెంటు ఫండు జాప్యం సమస్య

అన్ని ట్రేడ్ యూనియన్లకు ఎ. పి. టి. యు. సి సూచన

హైదరాబాద్, జులై 16

ప్రావిడెంటు ఫండ్ పరిష్కారం విషయంలో జాప్యం జరిగిన కేసులగురించి విచారణ జరిపి వాటి పరిష్కారానికై తగిన చర్యలు తీసుకొనేందుకు అ యా ట్రేడ్ యూనియన్లన్నీ రీజనల్ ప్రావిడెంటుఫండు ఆఫీసు, హైదరాబాద్‌కు తెలియజేయాలని ఎ. పి. టి. యు. సి కార్యదర్శి శ్రీ కె. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

పి.ఎఫ్ సమస్యపరిష్కారాలలో వివక్షతైన జాప్యం జరుగుతున్న దృష్ట్యా యీ కొత్త ఏర్పాటు చేయవలసివస్తు. ఏ ఆర్. ఓ. ఫండు పంపే పత్రాలు ఎ.పి.టి.యు.సి. కార్యాలయానికి కూడా పంపినట్లయితే అయనలో ఎ. పి. టి. యు. సి కూడా సంప్రదిస్తుందని శ్రీ శ్రీనివాసరావు తెలిపారు.

అస్సాం, అరుణాచల ప్రదేశ్‌లలో వరదల ఉధృతి

గౌహతి, జులై 16

పరివాహక ప్రాంతాలలో గత 4 రోజులుగా జరిపిన వర్షాలకారణంగా అస్సాం, అరుణాచల ప్రదేశ్‌లలోని బ్రహ్మపుత్ర, దాని ఉపనదులు పొంగి వరదల ఉధృతి పెరిగింది.

వరదనీరు పలుచటభూములను, ప్రజల నివాసాలను, కొన్ని చోట్ల పంటలనుకూడా ముంచెత్తడంతో అనేక ప్రాంతాలలో రోడ్డు రవాణా స్తంభించి పోయినట్లు అధికారి వార్తలు తెలియజేస్తున్నాయి

ఎగువ అస్సాంలోని డిబ్రూగర్, నీమతి చోట్ల బ్రహ్మపుత్ర ప్రమాద స్థాయిని దాటింది.

బురడిహింగ్, పాగ్లాదియా, దికి, నోనాలలో నదిలో బ్రహ్మపుత్ర ఉపనదులు కూడా నదిలో ప్రమాద స్థాయిని దాటి పోయాయి

శివరామన్ నాయకత్వాన కమిటీ

న్యూఢిల్లీ, జులై 16

భూ వినియోగ సమన్వయానికి కేంద్ర కమిటీ ఏర్పాటుపై సూచనలు యివ్వడానికి ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ వి. శివరామన్ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసింది.

ఈ కమిటీ మూడు నెలలలోపల తన నివేదికను సమర్పిస్తుంది.

కార్మిక వ్యతిరేక ఆర్డినెన్సులకు ప్రతిఘటన

ఢిల్లీ వామపక్ష ట్రేడ్ యూనియన్ల సమావేశం పిలుపు

న్యూఢిల్లీ, జులై 16

నేడు స్తంభనకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన కార్మిక వ్యతిరేక ఆర్డినెన్సులు అమలును ప్రతిఘటించాలని కార్మికవర్గానికి, ఉపాధ్యాయులకు యిక్కడ జరిగిన వామపక్ష ట్రేడ్ యూనియన్లు నేడు సంయుక్తంగా పిలుపు యిచ్చాయి.

సమావేశానికి ఎఐటియుసి, యుటియుసి, హెచ్.యంఎస్, హెచ్, యమ్ యస్. ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ ఆర్డినెన్సుద్వారా ప్రభుత్వం దేశంలోని మొత్తం శ్రామికవర్గంపైనే దాడులు నిర్వహించింది, ఈ ఆర్డినెన్సులు ఉపసంహరించేంతవరకు పోరాడని జరిగ్గా తంచేసి, ప్రతిఘటించాలని పిలుపు యిచ్చింది.

సమావేశం అనంతరం ఒక ప్రకటన విడుదల చేయబడింది.

ద్రవ్యోల్బణానికి తోడదీసిన వాస్తవమైన ఆర్థిక, ద్రవ్య సం

విశాలాంధ్ర

1974 జులై 17 బుధవారం

మాటలు కోట దాటినా గడపదాటని ఆచరణ

ఆర్థిక రంగంలో నానాటికీ తీవ్రతరమవుతున్న సంక్షోభ పరిస్థితులపై చర్చలు, సుదీర్ఘ తీర్మానాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి ఉగ్గుతో పెట్టిన విద్య. కాగా ఆ తీర్మానాలను అమలు చేయడమొచ్చేసరికి అదే పరిగా కలాయించడమో. అది సాధ్యకాకపోతే అమలుచేస్తున్నట్లే చేసి ఆచరణలో తూట్లు పొడవడమోకూడా రివాజుగా వస్తున్నదే. పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి, ద్రవ్యోల్బణం, గుప్తధనం, అదనపు వసర్ల నేకరణ మొదలగు అంశాలపై కాంగ్రెసు కార్యవర్గం తాజాగా రూపొందించిన "దశసూత్ర" కార్యక్రమం కూడా పై కోవలోదే. కాంగ్రెసు చిలకముందు ఢిల్లీ ఎ.ఐ.సి.సి.లో ప్రసుతం ప్రణాళికా శాఖ సహాయ మంత్రిగా వున్న శ్రీ మోహన్ ధారియాచే ప్రతిపాదించబడి ఆమోదింపబడిన 'దశ సూత్ర' కార్యక్రమానికి యిప్పటి దానికి సంఖ్యా పరంగా తప్ప యితర తా సారూపాన్యత లోపించడం యాదృచ్ఛికం కాదు. ఆర్థికరంగంలో ప్రభుత్వ విధానాల్లో నానాటికి వ్యక్తమవుతున్న మితవాద, తిరోగమన ధోరణుల పరిధికి లోబడే ఈ వారాంతంలో జరిగిన ఎ.ఐ.సి.సి. సమావేశంలో చర్చనీయాంశంగా రూపొందించబడిన కార్యవర్గ తీర్మానం యిలా వుండక మరో విధంగా వుంటేనే ఆశ్చర్యకరంగా వుండేది.

3600 పదాలతో కూర్చిన కాంగ్రెసు కార్యవర్గ తీర్మానంలో ఏకరువుపెట్టిన అనేక విషయాలు కొత్తవేమీ కావు. పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితికి సంబంధించిన శాసనం విషయంలో కేంద్రమే చేయాలని రాష్ట్రాలు, రాష్ట్రాలే చేయాలని కేంద్రం కొన్నేండ్లుగా పరస్పరం చేతులు విదులుచుకొనడానికి బాధ్యత ఎవరిది? అలాగే అదనపు వసర్ల నేకరణ విషయంలో ప్రత్యేకించి ప్రణాళికా మంత్రి శ్రీ ధార్ తోసహా ప్రభుత్వ ప్రతినిధులు పదేపదే చెబుతున్నట్లు వ్యవసాయ రంగంలో గత నాలుగు ప్రణాళికా పెట్టుబడులవల్ల వ్యవసాయోత్పత్తుల ధరపరలవల్ల, అధికంగా లాభపడిన ధనాఢ్య వర్గాలనుండి వసర్లు రాబట్టడంలో అడ్డొస్తున్న దెవరు? ఇప్పుడొక్కొక్కటిగా రాష్ట్రాలలోని కాంగ్రెసు ప్రభుత్వాలు రాజ్ కమిటీ సిఫారసులు ఆచరణాత్మకం గావని, అమలులో యిబ్బందుల పేరిట తిలోదకాలివ్వడం చూస్తున్నాం. వ్యవసాయాదాయంలో దేశమంతటికీ అగ్రస్థానంలోవున్న పంజాబ్ ప్రభుత్వం తాజాగా రాజ్ కమిటీ సిఫారసులను ఎగనామం పలికింది. ఒకవైపు ప్రణాళికా వసర్ల నేకరణలో భూస్వాములు తమవంతు యివ్వడంలేదని శ్రీ ధార్ ప్రకటిస్తున్న సమయంలోనే పంజాబ్ ప్రభుత్వంపై నిర్ణయంచేయడం అంటేఅంతకన్నా కాంగ్రెస్ తీర్మానాలకు, ఆచరణకు కల అనుసంధానంపై నందర్భోచిత వ్యాఖ్య వుండబోదు.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం విషయంలో ఎ.ఐ.సి.సి. తీర్మానాన్ని బుట్టదాఖలా చేసేముందు కనీసం దాన్ని సంప్రదించడం అవసరమని కూడా భావించని కాంగ్రెసు కార్యవర్గం తాజాగా ప్రకటించిన దశసూత్ర కార్యక్రమంవల్ల ఎలాంటి ప్రయోజనం వుండదు. ద్రవ్యోల్బణ వ్యతిరేక చర్యల పేరిట యిటీవల పేద, మధ్య తరగతి శ్రమజీవులపై వేతన స్తంభన రూపంలో ప్రకటించిన దాడిని పై తీర్మానం సమర్థించిన విధమే దాని స్వభావాన్ని స్పష్టంగా తెలియచేస్తుంది.

"బ్లాక్ మనీ"ని బెటికిలాగకుండా ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం అసాధ్యం

దేశంలో పోటీ ఆర్థిక వ్యవస్థకు సంబంధం లేకుండా ద్యాంకులు విపరీతంగా నడుపుతున్న సుమారు 15000 కోట్ల నుండి రు. 20000 కోట్ల వరకున్న గుప్తధనమను విర్యూలింపదగిన ద్రవ్యోల్బణాన్ని, పేటిఅరికధరలను నివారించడం సాధ్యం కాదని, ఈ విషయాన్ని ప్రభుత్వం ఎంత త్వరగా అరికట్టగలదో అంతకు ముందు దృష్టి నుండి, కడకు బూర్జువా ఆర్థిక వేత్తలు, బూర్జువా పత్రికల దృష్టినుండి కూడా తప్పించలేకపోయిందనే సృష్టమౌతుంది.

వేతనాలను, డి. ఎ. ను స్తంభింపజేస్తూనూ, నామమాత్రంగా డివిడెండ్లు ఎంపకాన్ని పరిమితం చేస్తూనూ ప్రభుత్వం ఆర్డినెన్సులపై టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్ప్రెస్, హిందూ మొదలైన పత్రికలు వ్యాఖ్యానిస్తూ బ్లాక్ మనీని అరికట్టందనిదే ద్రవ్యోల్బణాన్ని నిరోధించడం సాధ్యంకాదని హెచ్చరించాయి.

పత్రికల వ్యాఖ్యలు

హిందూ పత్రిక జులై 9 వ తేదీన వ్రాసిన సంపాదకీయంలో ఇలా తెలిపింది.

"బహిరంగ సరఫరకుండా చెలామణిలో ఉన్న పెహారమైన ఆదాయాలను (దొంగ నోట్ల చెలామణీని అటుంచి) మార్కెట్లో న్యాయార్జిత కాలను ఎందుకు కొరగాకుండాచేస్తూ ద్వేవ్యగా చెలామణి అవుతున్న ద్రవ్య విత్వాలను అదుపు చేయడానికి ఏదో ఒకటి చేయవలె...సరఫరను నిర్బీకరించడంసరిపోదు"

ఇండియన్ ఎక్స్ప్రెస్ అనే రోజు సంపాదకీయంలో ఇలా వ్రాసింది:

"ఆర్థిక వ్యవస్థపై డేయాయి పత్తిడిని తగ్గించడానికి...ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి అవసరమైన బ్లాక్ మనీ చెలామణిలో వుండగా సాధ్యంకాదు. అవసరమైన సరఫరలు నిల్వలను వ్యవసాయదారులు వర్తకులు కలిసి దాచిపెడుతున్నంతవరకు సాధ్యంకాదు. బ్లాక్ మార్కెటింగ్‌ను, దొంగ నిల్వలను ఇతర అన్ని సరఫరులో చట్టా న్యాయాలను అరికట్టడానికి కఠిన చర్యలు అవసరం."

టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక జులై 9వ తేదీన సంపాదకీయం రాస్తూ "బ్లాక్ మనీ చెలామణిని అరికట్టి ఉత్పత్తిని పెంచే అచ్చరమైన చర్యలు తీసుకోవడే ధరల నిర్బీకరణసంభవమనిపించడంఅశాస్త్రీయం" అని హెచ్చరించింది.

ద్రవ్యోల్బణ నిరోధానికి ప్రభుత్వానికి సూచనలు సమర్పించిన 140 మంది ఆర్థిక వేత్తలలో ప్రముఖులైన ప్రొఫెసర్ సి. ఎన్. వకీల్, డాక్టర్ బ్రహ్మానంద "ఆర్డినెన్సులను పాక్షికంగా మాత్రమే తాము బలపరచుతున్నామని, ఉత్పత్తి పెరుగుదలతో సంబంధం లేకుండా ద్యాంకులు విపరీతంగా డబ్బులు యిస్తున్నాయని, ద్రవ్య చెలామణి తగ్గించడానికి రు. 100 రూపాయల నోటును స్థంభింపజేయాలని" సూచించారు.

బ్లాక్ మనీ విశ్వరూపం

బ్లాక్ మనీ నేటి ఆర్థిక వ్యవస్థను తలక్రిందులు చేస్తున్నవిషయాన్ని ఈనాడుకాదు ఏనాటినుండో ప్రజలు, ప్రతిపక్షాలే గాక ప్రభుత్వం నియమించిన వివిధ విచారణ కమిషన్లు కూడా హెచ్చరించుతూ వస్తూనే వున్నాయి.

1970 లో వాంచూ కమిటీ సమర్పించిన నివేదికలో 1961,62లో రు 700కోట్ల మేరకు వున్న గుప్తదాయం 1968,69 నాటికి రు. 1400 కోట్లకు పెరిగిందని తెలియజేశారు. అయితే దీనిగురించి విన్నాభిప్రాయాలున్నాయి.

వాంచూ కమిటీ మెజారిటీ నివేదికతో విభేదించుతూ కమిటీలో మరో సభ్యుడైన డాక్టర్ రంగనేకర్ 1961,62 నాటికే రు. 1301 కోట్ల గుప్తధనం ఉందనీ, 1968 69 నాటికి అది రు. 2823 కోట్లకు పెరిగిందని తెలియజేశారు ఏడాదికి 13% చొప్పున బ్లాక్ మనీ పెరుగుతూందనీ తాత్కాలిక ఆదాయం పెరుగుదల (11 శాతం) కంటే ఇది 2 శాతం ఎక్కువగా ఉన్నదనీ తెలిపారు.

ఎక్కౌంట్లలో చూపబడుతూ దాచిపెట్టిన ఈ డబ్బు ఒక్కటే కాదు ఇంకా కనకకాలరూపంలో బ్లాక్ మనీ చెలామణి పాపం పెరిగినట్లు పెరుగుతూ వచ్చింది, బహిరంగ పరిచిన ఎక్కౌంట్ మేరకు ప్రభుత్వానికి చెల్లించవలసిండి చెల్లించకుండా ఎగ్గొట్టుకుంటూ రు.1000 కోట్ల పన్నులను పెట్టుబడిదారీ వాణిజ్య వర్గాలు ఎగవేస్తున్నాయి. ఈ ఎగ్గు పేసిన సొమ్ముంతా గుప్త ధనంగా మారుతోంది.

బ్లాక్ మనీ కేవలం నోట్ల రూపంలోనే ఉండి పోవడం లేదు. అది అనేక రూపాలు ధరించుతూ ఉంది. కరెన్సీ రూపంలోకాక బ్లాక్ మనీని సురక్షితంగా ఉంచుకోవడానికి బంగారం, నగలు, వజ్రాలు, భూమి, భవనాలు రూపంలోకి మార్చుతున్నారు.

ఏటి విలువనుకూడాదక్కించేతేగానిమొత్తం గుప్తధనపద ఎంతో గుప్తధనం లావాదేవీల ఆర్థిక వ్యవస్థలో ఎంత ముఖ్యమైన పాత్ర వహించుతున్నాయో తెలియదు.

దొంగవ్యాపారం దొంగనిల్వలు

ఇక పోగా కరెన్సీ రూపంలోవున్న బ్లాక్ మనీ కూడా పూరికే కూచోదుకదా! దొంగ వ్యాపారానికి ఇదిప్రధానసాధనంగాఉపయోగపడుతూ నిరంతరం వృద్ధి అవుతోంది. ఒక పారి కొంత సరకుకొని విక్రయిస్తే అది అధిక ధరకు అమ్మిన తరువాత బ్లాక్ మనీ పెట్టుబడి రెండింతలు మూడింతలు అంటూ అది కూడా తిరిగి మొత్తం బ్లాక్ మనీలో లాభానికి లోనవుతుంది.

నిర్దిష్ట చర్యలు

ఈ గుప్త ధనాన్ని నిర్మూలించడానికి రు. 100 రూపాయల నోట్లను రద్దు చేయడం, నిర్లక్ష్యంగా దొంగవ్యాపారాన్ని దొంగ నిల్వలను పట్టుకోడానికి తగ అధికారాన్ని ఉపయోగించడానికి బదులు ప్రభుత్వ 1965 లో గుప్త ధనాన్ని స్వచ్ఛందంగా వెల్లడించే పథకం అంటూ ప్రవేశపెట్టి అపహాస్యం పాలైంది. నిజమా తారలమిద, అన్నదమ్ములు కొంతమంది వ్యాపారస్తులు మీద దాడులు జరిపి కొద్ది మొత్తాలు పట్టుకోవడం తప్ప గుప్త ధనాన్ని వెలికితీయడానికి నిర్దిష్ట చర్యలు ఏమీ తీసుకోలేదు.

పెద్దనోట్ల రద్దుతో బాటు బ్లాక్ మనీహవాలు దరించుకున్న పట్టణ ఆస్తులకు, ఆదాయాలకు పరిమితులు విధించడం అవసరం. వ్యవసాయదాయంపై పరిమితికూడా విధించి నప్పుడే గ్రామీణ ప్రాంతాలలో పై వర్గాల చేతుల్లో నేడు అపారంగా పోగుపడినధనాన్ని ఆదాయ అవసరాలకు మళ్లించడానికి వీలవుతుంది. బ్యాంకుల రుణ విధానం కూడా తక్కువ వ్యాపారాన్ని ప్రోత్సహించుతుంది. ఈనిధానం కూడా సమూలంగా మారాలి.

పెట్టుబడిదారీ, దూర్యాస్య వర్గాల వద్ద అపారంగా పేరుకుపోయిన ఈ గుప్తధనం వల్లనే దొంగ వ్యాపారం, దొంగ నిల్వలు దేశంలో విపరీతంగా పెరిగిపోయాయి వలె తంగానే ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. స్థిరాదాయాలు కల్గిన మధ్య తరగతి, కార్మిక వర్గాల విజాదాయాలు తరిగిపోయాయి.

ఈ పరిస్థితుల్లో ద్రవ్యోల్బణ నిరోధం పేరుతో ప్రభుత్వం స్థిరాదాయాలు కలిగినవారి వేతనాలను, డి.ఎ.లను స్తంభింపజేయడానికి తద్వారా వారి జీవన స్థాయిని దెబ్బకొట్టడానికి పూనుకుంది.

పోటీ ఆర్థిక వ్యవస్థ నడుపుతున్న బ్లాక్ మనీని నిర్మూలించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం ఎన్నటికీ సాధ్యంకాదు. అప్పుడు కాని ధరలను స్థిరీకరించడం జరుగదు.

ధరలను స్థిరీకరించకుండా స్థిరాదాయాలు కల్గిన గ్రామిక, మధ్య తరగతుల వేతనాలను స్తంభింపజేయడం అంటే వారి కడుపులు మాడ్చి స్వార్థపరవర్గాల దోపిడీకి జారిని గురిచేయడం మాత్రమే.

గుంటూరుజిల్లా మార్కెటింగ్ సొసైటీ కుంభకోణం

దర్యాప్తుకై ప్రజా ప్రతినిధుల డిమాండ్

హైదరాబాదు, జులై 16

గుంటూరుజిల్లా మార్కెటింగ్ సొసైటీ నిర్వహణ గత ఐదు సంవత్సరాలుగా పాలకులు అధ్వాన్నంగా వున్నందున డిపార్టుమెంటల్‌గా ఎలుపాల్సి విచారణలు జరిపి, 1974 మార్చిలో సొసైటీని సూపర్‌సీడ్ చేసి, జూన్ 1వ తేదీనుండి దాని అధ్యక్షులను జిల్లా కలెక్టరుకు అప్పగించారు.

మార్కెటింగ్ సొసైటీ వ్యవహారాలు యితర గట్టుపడ్డానికి బిజినెస్ మేనేజరు శ్రీ యు. శేషావతారం, అధ్యక్షులు కృష్ణదాసు స్వామిరెడ్డి చేసిన నేరాలే ఎక్కువ కారణమని, అందుచేత వారిపై గ్రేవిఛార్జ్ అరెస్టు చేశ. నేర పరిశోధక శాఖచేత విచారణ జరిపించవలసిందిగా శాసనసభ ప్రతినిధి వాయిదులు శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ యస్. వెంకటరత్నం; ఎం.ఎల్.ఎ.,శ్రీమతి పాముల్లపాటి బేబి, ఎం. ఎల్. ఎ., శ్రీ కె. నాగయ్య, ఎం. ఎల్. ఎ., వత్తిపాము పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ కె. నాగేశ్వరరావు, ప్రదేశ్ కాంగ్రెస్ గ్రోయర్స్ కన్వీనర్ కస్వీనరు శ్రీ జి. వెంకటేశ్వరరావు బాగాకు ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షులు శ్రీ డి. వీరయ్య ముఖ్యమంత్రికి సమర్పించిన మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు

వారు యిలా తెలిపారు:

వ్యవసాయాశాఖ పర్యవేక్షణలో పిమిత్తం లేకుండా, యూరియా అమ్మకం చేయవలసిందిగా బిజినెస్ మేనేజరు అన్ని గోదాంగ్ల కీపర్లకు ఆదేశాలు యిచ్చారు 1974 సంవత్సరం, డిసెంబరు నెలలో గుంటూరు, నరసరావుపేట గోదాన్ కీపర్లు దొంగ రికార్డులతోపాటు విత్తులు సృష్టించినట్లు అయినవడింది.

అంతేకాదు. 1974-75 సంవత్సరంలో, అంతకు ముందు సంవత్సరంలో వలె కాకుండా, తుందడ పిలవకుండా, లక్షల రూపాయలు విలువచేసే క్రిమిసంహారక మందులను ప్రభుత్వ ఆదేశాలను పిట్టదంగా బజారు రేటుకు 5 శాతం ఎక్కువ పెట్టి ప్రైవేటు డీలర్ల వద్ద నుండి కొని, రైతాంగానికి అమ్మించారు. దావల్ల రైతాంగం ఎంతో నష్టపోయింది. తమవాటా ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ యిచ్చింది. ప్రైవేటు వర్తకుల వద్ద నుండి భద్ర ఎదుర్కొంగా కొన్నందువల్ల వచ్చిన లాభాన్ని, బిజినెస్ మేనేజరు, సొసైటీ అధ్యక్షులు పంచుకు చేసుకున్నారు.

క్రిమిసంహారక మందులు కొనుగోలులో ప్రభుత్వ సబ్సిడీ రాకుండాను, కొన్ని కంపెనీలకు పూర్తి మొత్తాలు చెల్లించడంవల్ల సొసైటికి రు. 2.4 లక్షల నష్టం వచ్చింది. ఈవిధంగా చెల్లింది. అయా కంపెనీలవద్ద నుండి బిజినెస్ మేనేజరు పెద్ద మొత్తాలో కమిషన్లు తీసుకున్నారు.

బిలకలూరిపేట పెదనందిపాడు, పత్తెపల్లి గోడౌన్ కీపర్లతో సమ్మతి 1973 మార్చిలో సుమారు రు.30 వేల విలువ చేసే క్రిమిసంహారక మందులు బ్లాక్ మార్కెట్లో అమ్మించారు. బిజినెస్ మేనేజరు యిలు గోడౌను కీపర్లతోను, అటు సొసైటీ అధ్యక్షులితోను తమ్మక్కై అనేక నేరాలు చేశారు.

1972 లో నత్రజని ఎరువులు 15 శాతం, కాంప్లెక్స్ ఎరువులు 25 శాతం తేలాయింద వలసిందిగా జిల్లాకలెక్టరు అనుమతి యివ్వగా, అధ్యక్షులు 50 శాతం ఎరువులను నర్సిపట్టు జారీచేశారు.

1971 లో అర్. కోటేశ్వరరావు అనే గురజాల గోడౌన్ కీపరు ఎరువులు దొంగిలించినందుకు వప్పించడు చేయబడ్డాడు.

గుంటూరు గోడౌన్ కీపరు 1973 వ సంవత్సరంలో రవ్వ, మైదాలు కల్తీ చేసినందుకు గుంటూరు మున్సిపాలిటీ ఫుడ్ ఇన్‌స్పెక్టరు కేసుపెట్టగా శిక్షపడింది.

ఇదే గోడౌన్ కీపరు బియ్యం అమ్మకాలో రు. 2,500 లు దుర్వినియోగం చేసినట్లు కేసు పెట్టబడింది. అయితే యీ మొత్తాలను రికవరీ చేయడానికిగాని, గోడౌన్ కీపరు పై నర్వగాని తీసుకోలేదు.

ఇదేవిధంగా అనేక దుర్మార్గాలకు,దుర్వ్యయాలకు బిజినెస్ మేనేజరు, అధ్యక్షులు ఒడిగట్టి సొసైటికి తీవ్రనష్టం కలిగించారని వారు తెలిపారు.

సైప్రెస్

(1 వ పేజీ తరువాయి)

వర్సించారు.

సోవియట్ వ్యాఖ్య

సైప్రెస్ అంతరంగిక వ్యవహారాల్లో గ్రీక్ ప్రభుత్వ జోక్యం పూర్తిగా వుందనీ, గ్రీక్ ప్రభుత్వ పూర్తి దాస్యత అనీ, గ్రీక్ సైనిక ప్రభుత్వం బహ్య రాజ్య సమితి ప్రణాళికను అన్ని దేశాలు గుర్తించిన అంతర్జాతీయ న్యాయసూత్రాలను కాలరాచి పేకంపే సోవియట్ వార్తాసంస్థ తెలియజేసింది.

ఐ.రా.స. దళాల తరలింపు

పదవీచ్యుతుడైన సైప్రెస్ అధ్యక్షుడు మకారియోస్ విన్నాతి వాయిస్య సైప్రెస్‌లో ఐరా దళాలను వెంనన బ్రిటిష్ అధికారులతో మాట్లాడాలని ఐరా బ్రిటిష్ అధికారులు తెలిపారు

పాపోస్ పట్టణంలోని బ్రిటిష్ డిస్ట్రిక్టు కమాండరు ఆర్మీ విషయం చూశారని, కాని తిరుగుబాటు సైనికులు అయన తరిమివేసినట్లు ప్రకటించారని తెలిపారని ఐ. రా. స. ప్రతినిధి తెలిపాడు.

ఐ. రా. స. ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చెయ్యవలసిందిగా సైప్రెస్‌లోని బ్రిటిష్ అధికారులు మకారియోస్ అడిగారని ఐ. రా. స. కార్యాలయంలోని బ్రిటిష్ అధికారి తెలిపాడు. ఇదేకాక అయా ప్రదేశాల సురక్షితంగా అక్కడినుండి వెళ్లిపోయేందుకు ఏర్పాటు చెయ్యమని కోరడానికి అయి వుంటుందని అన్నాడు.

సైప్రెస్‌లో ఉన్న బ్రిటిష్ దళాలలోని ఎనిమిదివేలాన సైనికులలో బ్రిటిష్‌వి సికులు కూడా వున్నారు.

ఆ సమావేశం తమకు బ్రిటిష్, బ్రిటిష్ వర్గాలద్వారా తెలియచేసినట్లు వారు తెలిపారు.

వెంటనే భద్రతా సంపు సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా మకారియోస్ కోరినట్లు ఐ. రా. స. వర్గాలనుండి తనకు వార్త అందినదని ఐ.రా.స. లోని సైప్రెస్ రాయబారి తెలిపారు.

నికోసియా రేడియోలో సైప్రెస్ ప్రజలకు మకారియోస్ విజ్ఞప్తి

అధ్యక్ష భవనంపై తాను దాడిలో మకారియోస్ తప్పించుకోవడం ప్రజలు చిన కొద్దిపేపటికి, సైప్రెస్ ప్రజలను ఉద్దేశించి మకారియోస్ చేసిన ప్రకటన రేడియోలో ప్రసారం అయింది.

సైప్రెస్ రేడియోను సాయుధ తిరుగుబాటు సైనికులు స్వాధీనం చేసుకున్న వెనువెంటనే నికోసియా కాలమ్ సైప్రెస్ కొత్త అధ్యక్షుడని ప్రకటించుకున్నారు.

తర్వాత కొద్దిపేపటికి, "స్వతంత్ర సైప్రెస్ రేడియో కేంద్రంనుండి "ఎథెన్స్ సైనికులు నన్ను పదవీచ్యుతుణ్ణి చేయడం ధ్యేయంగా పెట్టుకుంది. కాని వాడు విఫలమయ్యాడు. సైనికులు జరిపిన తిరుగుబాటు విజయవంతంకాదు.

ఇంతకూ వాడు పాల్పడిన విజయం సైప్రెస్ గ్రీస్, కాన్స్టింగు కాన్స్టాలేషన్ స్వాధీనం చేసుకోడం మాత్రమే.

"వాడు దీర్ఘకాలంగా నన్ను పట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. యిప్పుడు వాడు సైప్రెస్‌ను, సైప్రెస్ ప్రజలను విధ్వంసం చెయ్యాలని నిర్ణయించుకున్నాడు, కాని వాడు విజయం సాధించలేడు. కాని వాడు సైప్రెస్ ప్రజల ప్రతిపత్తిని పోరాటాన్ని ఎదుర్కొనలేని నుంచి."

అయన కంఠం ఉద్వేగంతో ఒణికింది. "తన వెనుక ప్రజలందరూ సమీకృతులు కావలసివుంటగాను, పవిత్రమైన ప్రతిపత్తిని పోరాటాన్ని కొనసాగించి, స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవలసిందిగా" మకారియోస్ విజ్ఞప్తి చేశారు.

"స్వాతంత్ర్యం వర్ధిల్లాలి! సైప్రెస్ వర్ధిల్లాలి" అని మకారియోస్ ప్రసంగాన్ని ముగించారు.

నాయంకాలం చీకటిపడే సమయానికి, 11 గంటల తర్వాత, నికోసియాలో జాబ్జులు విపరీతపరికి చేసుకున్నాయి కాని పీమన రొక్కి రావద్దని పౌరులకు హెచ్చరిక చేయబడింది.

పోయినవారం ఉపయోగించిన మార్గమే అందులేమ్మలు, సైనికవాహనాలు కనబడలేదు. గ్రీకు దళాలో దక్షిణ, అగ్నేయ ప్రాంతాలలో బ్రిటిష్ స్థావరాలలో సైనికులను, వారి కుటుంబాలను, "పారిపోవడం" పట్టుబడకుండా వుండేందుకు, యిళ్ళలోనే వుండి పోవలసిందిగా తెలియజేశారు.

గంధ్రగోళ పరిస్థితి తొలగిపోయేవరకు, నికోసియాలోని కార్యాలయంలోనివారివిధానాలు యిళ్ళలోనే వుండిపోవలసిందిగా కోరారు.

మకారియోస్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా తిరుగుబాటు ముగిసాక సైనికబృందాలు నికోసియాలో తిరుగుతుండగా పట్టుబడిన 200 సంపని మాత్రం సెంట్రల్ జైళ్ళలో బంధించారు.

కొమ్మన్ ప్రకటన

సైప్రెస్, గ్రీసును ఏకీకృతం చెయ్యడం, సైన్యానికి, ప్రజలకు మధ్య సమ్మోద్భావం ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం తర్యత్నం తీసుకుంటుందని కామన్వెల్త్ అధ్యక్షుడు కామన్ రేడియోలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

బాధ్యతా రహితమైన భుట్టో ప్రకటనలు

విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ విమర్శ

ఢిల్లీ, జులై 15

పాకిస్తాను దూషిస్తూ పాక్ ప్రధాన మంత్రి భుట్టో చేస్తున్న ప్రసంగాలు దార్యతా రహితంగానూ, అందోళన కలిగించేవిగానూ వున్నాయని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ యిక్కడ ప్రకటించారు.

"సిమ్లా ఒప్పందం మేరకు ఇటువంటి బాధ్యతారహితమైన ప్రకటనలు చేయటాన్ని భుట్టో విరమించ గలరని మేము భావిస్తున్నాము" అని అయనన్నారు.

గత రాత్రి స్థానిక లైన్స్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ అయన పై విధంగా అన్నారు.

కాశ్మీర్, అప్పచిస్తాన్‌లలోని రాజకీయ పరిణామాలతో బారత్‌కరసిన అణువరీక్షను ముడిపెడుతూ ఇటీవల భుట్టో చేసిన ప్రకటన పాకిస్తానులను తప్పుతోవ పట్టించేందుకు పుట్టిన సంతతడిందని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

"ఒక దేశ ప్రధాన మంత్రిగా యిలు పంటి ప్రకటనలు చేయటం దాయకారి కాదు. అయిన ప్రకటనలలో ఏ మాత్రం వాస్తవం లేదు" అని అయన చెప్పారు.

శాంతియుత ప్రయోజనాలకోసం బారత్ జరిపిన అణు పరీక్షను వ్యతిరేకంగా పెంటో, కోవటం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

రేగు జరిగిన ఈ సమావేశానికి పార్లమెంటు సభ్యులు శ్రీ యమదండావతి (సోష) అధ్యక్షత వహించారు.

కేరళకు 80 వేల టన్నుల బియ్యం సరఫరా

కేంద్రం హామీ ఇచ్చినట్లు తరుణాకరన్ వెల్లడి

తిరువనంతపురం, జులై 14

కేరళకు జులై నెలకు కేటాయించిన 80 వేల టన్నుల బియ్యాన్ని సరఫరా చేసేందుకు కేంద్రం హామీ ఇచ్చినట్లు కేరళ హోంమంత్రి శ్రీ కె. కరుణాకరన్ తెలియచేశారు.

ఢిల్లీనుండి తిరిగి వచ్చిన పెంటనే ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కేరళ పంచాయతీ బహిరంగ మార్కెట్లో కొన్న గోధుమలను ఆదులను ఆహార సంస్థ కేరళలోని విల్వాల నుండి 15 వేల టన్నుల గోధుమలను ఎగుమతి చేస్తుందని తెలిపారు.

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపిన లేఖ విషయమై ఒక విలేకరి ప్రశ్నించగా కేరళకు ఆహారధాన్యాల సరఫరా పెంపు చేయాలనే ఉద్దేశ్యం తమకులేదని, పాత్ కార్యాచరణ సమ్మ విషయం రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొనివెళ్లడమే తమ ఉద్దేశ్యమని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారని అయన అన్నారు.

తమిళనాడులో జరుగుతున్న మళ్లయాళీ వ్యతిరేక పరిణామాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది, యీ విషయమై కేంద్రం తమిళనాడు ప్రభుత్వంతో సంప్రదిస్తున్నదని తెలిపారు.

అధికారభాషా కమిషన్ పర్యటన

(విశాలాంధ్ర విలేకరి)

నర్సాపురం, జులై 14

మగో" జిలా నర్సాపురం తాలూకాకి జులై 10 వ తేదీన తెలుగు అధికార భాషా కమిషన్ వచ్చింది, తాలూకా సమితి, మున్సిపాల్టీలలో తెలుగు భాషను 1974 తెలుగుసంవత్సరాది నుండి అమలు జరుగుతున్న దానిని పరిశీలించుటకు యీ కమిషన్ ఉభయ గోదావరి జిలాలలో రెండవదిగా కార్యక్రమం నిర్వహించుకొని జులై 7 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు తిరుగుతున్నది.

మొత్తాలు సమితి, నర్సాపురం మున్సిపాల్టీ, నర్సాపురం తాలూకా ఆఫీసు, సబ్ రిజిస్ట్రారీ, సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులలోని రికార్డులను పరిశీలన చేశారు.

కమిషన్ అధ్యక్షులు శ్రీ దాసిరాజు గోపాలకృష్ణయ్య, తెలుగులోనే నిర్వహిస్తున్న కార్యక్రమాలు కొనసాగించాలని, ప్రజలు మాట్లాడుకొనే పదాలనే వాడాలని, ఉద్యోగులు సమర్థించి అన్నారు.

కాసేపు మంత్రి సభ్యులు శ్రీ వి. వి. రావు తాలూకారి, శ్రీమతి టి అనసూయమ్మ, శ్రీ తులాబందల నాగేశ్వరావులు ఈ కమిషనులో వున్నారు.

అనంత వెంకటరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 13

అనంతపూర్‌లో ఏపిలో ఎయిర్ టెల్ కోసం ప్రజలకు స్వాధీనం చేయుకొన్న బంజరు భూమిని సంరక్షణ అనంతపురానికి చెందిన శాసనసభ్యులు శ్రీ అనంత వెంకటరెడ్డి నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం ఈ భూమి పూర్తికనే వదలి వేయబడివున్నదని అయిన తెలిపారు.

హరిజనులపై దౌర్జన్యాలు

శ్రీ ఊటుకూరి ఖండన

విజయవాడ, జులై 14

కడపజిల్లా రామవరప్పాడు హరిజనులపై మోత్యాయుధులతో యి టీ నల జరిపిన అమానుషకృత్యాలను ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక సంఘం కార్యదర్శి శ్రీ ఊటుకూరి నరసింహారావు ఒక ప్రకటనలో ఖండించారు.

హరిజనులపై దౌర్జన్యాలు జరిపేవారు ఎంతటి బలవంతులైనా ప్రభుత్వం వారిపై కఠినచర్యలు తీసుకొనాలని కోరారు.

బ్రాండ్ మనీ విశ్వరూపం

బ్లాక్ మనీ నేటి ఆర్థిక వ్యవస్థను తలక్రిందులు చేస్తున్నవిషయాన్ని ఈనాడుకాదు ఏనాటినుండో ప్రజలు, ప్రతిపక్షాలే గాక ప్రభుత్వం నియమించిన వివిధ విచారణ కమిషన్లు కూడా హెచ్చరించుతూ వస్తూనే వున్నాయి.

1970 లో వాంచూ కమిటీ సమర్పించిన నివేదికలో 1961,62లో రు 700కోట్ల మేరకు వున్న గుప్తదాయం 1968,69 నాటికి రు. 1400 కోట్లకు పెరిగిందని తెలియజేశారు. అయితే దీనిగురించి విన్నాభిప్రాయాలున్నాయి.

వాంచూ కమిటీ మెజారిటీ నివేదికతో విభేదించుతూ కమిటీలో మరో సభ్యుడైన డాక్టర్ రంగనేకర్ 1961,62 నాటికే రు. 1301 కోట్ల గుప్తధనం ఉందనీ, 1968 69 నాటికి అది రు. 2823 కోట్లకు పెరిగిందని తెలియజేశారు ఏడాదికి 13% చొప్పున బ్లాక్ మనీ పెరుగుతూందనీ తాత్కాలిక ఆదాయం పెరుగుదల (11 శాతం) కంటే ఇది 2 శాతం ఎక్కువగా ఉన్నదనీ తెలిపారు.

ఎక్కౌంట్లలో చూపబడుతూ దాచిపెట్టిన ఈ డబ్బు ఒక్కటే కాదు ఇంకా కనకకాలరూపంలో బ్లాక్ మనీ చెలామణి పాపం పెరిగినట్లు పెరుగుతూ వచ్చింది, బహిరంగ పరిచిన ఎక్కౌంట్ మేరకు ప్రభుత్వానికి చెల్లించవలసిండి చెల్లించకుండా ఎగ్గొట్టుకుంటూ రు.1000 కోట్ల పన్నులను పెట్టుబడిదారీ

నూతన వ్యవస్థకు మార్గం చూపాలి

కృష్ణాజిల్లా అరసం మహాసభలో రచయితలకు శ్రీ వై. విజయకుమార్ సూచన

విజయవాడ, జులై 15

"రచయితలు సమాజంలోని వర్గ వైరుధ్యాలను, అసమానతలను బహిర్గతం చేయడంతోపాటు నూతన వ్యవస్థకు మార్గం చూపాలి. కార్మికవర్గ పక్షపాతంతో రచనలు చేయడంద్వారా వర్గ పోరాట చైతన్యాన్ని సామాజిక చైతన్యంగా మార్చేందుకు కృషి చేయడమే నేటి అభ్యుదయ రచయితల లక్ష్యం కావాలి."

ప్రజాకవి మద్దూరి రామారావు "ఇంక్విలాబ్" గేయాన్ని శ్రీ అద్దేపల్లి గానం చేయడంతో ప్రారంభమైన బహిరంగసభకు మాతృకంగా ఎన్నికైన కృష్ణాజిల్లా అ. ర. సం. అధ్యక్షులు శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు.

ప్రదేశ్ అ. ర. సం. కార్యదర్శి శ్రీ ఏటూరి ప్రసాద్ ప్రసంగిస్తూ రచయితలు తమ రచనలను శ్రామిక జన బాహుళ్యం మధ్యకు తీసుకువెళ్ళాలని, అధ్యయనం కొనసాగిస్తూ సిద్ధాంతం, ఆచరణల సమన్వయాన్ని గుర్తించాలని అన్నారు.

అభ్యుదయ కవి శ్రీ గజ్జెల మల్లారెడ్డి ప్రసంగిస్తూ "ప్రజాస్వామ్యం ముసుగులో ఈ మహానంలో పేరుకు పోయిన చెత్తా, చెదారాన్ని అభ్యుదయం కవిత్వం అనే చీపురు పట్టుకొని ఊడ్చాలి. అయితే ఈ నామ మాత్రపు ప్రజాస్వామ్యాన్ని సైతం దిగమింగి కొందరి వ్యక్తుల ప్రాపల్యంలో నియంతృత్వం నెలకొల్పాలనే కక్షతకు వ్యతిరేకంగా అభ్యుదయ కవులు తమ పదునైన కలాలను ఎక్కుపెడతారు. పర్వతశిఖరమైన నూతన సమాజ నిర్మాతలైన శ్రామిక జనానికి ఉపయోగ పడేలా చేయడం అభ్యుదయ రచయితల ధ్యేయం కావాలి" అన్నారు.

అంతకుముందు జరిగిన ప్రతినిధుల సభకు శ్రీ తుమ్మల, శ్రీ పెద్దిభొట్ల, శ్రీ ఏ. లక్ష్మణరెడ్డి అధ్యక్షవర్గంగాను, శ్రీయుతులు తుమ్మలపల్లి, కె. రాజేశ్వరరావు, రవి పౌరధ్యక్షులుగా వ్యవహరించారు.

శ్రీ తుమ్మలపల్లి ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదిక ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

భవిష్యత్ కార్యక్రమంపై శ్రీ వీరా, యస్. రామకృష్ణయ్య, మైత్రేయ, దోదా యన మాట్లాడారు.

నూతన కార్యవర్గం

శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య అధ్యక్షులుగా, శ్రీ ఏ. లక్ష్మణరెడ్డి ఉపాధ్యక్షులుగా, శ్రీ తుమ్మలపల్లి సహాయకార్యదర్శిగా, శ్రీ రవి, శ్రీ కె. రాజేశ్వరరావు కార్యదర్శులుగా, శ్రీ మోటూరు వెంకటేశ్వరరావు కోశాధికారిగా, మరో 9 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

వ్యవహారిక భాషను ప్రవేశపెట్టటానికి అనుమతించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎకడమిక్ కౌన్సిల్‌ను అభినందిస్తూ రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలు కూడా అ అదర్శాన్ని పాటించాలని ప్యూపిల్స్ టాలతో నిండిపోతున్న వాళ్ళపుస్తకాలను అనుసరించకుండా జాగ్రత్త వహించాలని తీర్మానంలో కోరారు.

వ్యవసాయ, పరిశ్రమలలో ఉత్పత్తి పెరుగుదలని కోరుతూ ముడిపదార్థాల కొరత నిరోధానికి గట్టి సంపదీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఆహారధాన్యాలు, వాణిజ్యపంటల దరల నిర్వహణం ప్రజాస్వామ్యం అరికట్టే దిశలో సుంకాలని కోరింది.

పట్టణ, పారిశ్రామిక ప్రాంతాలలో కార్డు పద్ధతిపై సరసాలను క్రమబద్ధం చేయాలని, అవసరాలను తీర్చేందుకు అవసరమైనన్ని నిత్యావసరాలు పుంచుకోవాలని తీర్మానం కోరింది. అలాగే మిగతా ప్రాంతాలలో ఇజారా వర్గాలను నిలుపుచేసి కార్డుల పద్ధతిపై చౌక దుకాణాలద్వారా పంపిణీని కొనసాగించాలని కార్యవర్గం కోరింది.

టెస్టుట్యూబ్ శిశువుల జననం

లండన్ (ఇంగ్లాండ్), జులై 15

టెస్టుట్యూబ్ పద్ధతిలో పుట్టించడంలో వైద్య శాస్త్రం విజయవంతమయింది.

ఈ విధంగా పుట్టిన ముగ్గురు బిడ్డలు యూరప్ దేశాలలో పెరుగుతున్నారు.

మానవ అండాన్ని లేబరేటరీలో వత్సదశకు తీసుకువచ్చి శ్రీ గర్భకోశంలో ప్రవేశపెట్టడం ద్వారా టెస్టు ట్యూబ్ శిశువులు జన్మించారని బ్రిటిష్ వరిశోధన వేత్త ప్రొఫెసర్ రాబర్ట్ ఎడ్వర్డ్స్ చెప్పారు.

ఈ విధంగా జన్మించిన శిశువులందరు ఆరోగ్యంగా వుంటున్నారని, ప్రమాదకరమని దాటిపోయారని బిబిసి చెప్పింది. వీరిలో అందరికన్నా పెద్దబిడ్డ వయస్సు 18 నెలలు.

వ్యక్తిగత కారణాందృష్ట్యా యీ విషయాలను బయటకు తెలియ చేయకుండ దాచిపెట్టటం జరిగిందన్నారు. తనకు తెలిసినంతవరకు విజయవంతమయిన ఘటనలు యీ మూడేనని అయనన్నారు.

ఈ పరీక్షలో విజయవంతం కావాలంటే వత్స దశకు వచ్చిన అండాన్ని త్రోసివేయకుండా గర్భకోశాన్ని తయారు చేయవలసి వుంటుందన్నారు. ఈవిధంగా గర్భకోశాన్ని అండం స్వీకరించేటట్లు చేయటానికి ఏమి చేయాలో యింకా తేలలేదన్నారు.

సాధారణంగా అండాశయం నుండి గర్భకోశానికి అండాన్ని తీసుకుపోయే మార్గం దెబ్బతిన్న పలితంగా గర్భం దరించని శ్రీలలో అండాలను సేకరించి లేబరేటరీలో వత్స దశార్థంలో వుంచి నీర్యకణాలను జత చేస్తారు. ఒక వారం రోజుల తర్వాత అండం వత్స దశకు చేరుకుంటుంది. అప్పుడు అండాన్ని గర్భకోశంలో ప్రవేశపెడతారు. తద్వారా శిశు జననానికి అవకాశం వుంటుంది.

అయితే వత్స దశలోవున్న అండాన్ని బహిస్సు కాలంలో నెట్టివేయటం జరుగుతుంది. కాబట్టి అనేక ప్రయోగాలు విఫలమయ్యాయన్నారు.

రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధి

ఆవశ్యకత

శ్రీ నర్సప్ప వివరణ

కర్నూలు, జులై 15

రాయలసీమ ప్రాంతం పారిశ్రామికాభివృద్ధి కావటం ఒక్కటే ఆ ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని రాయలసీమ రిజినల్ కమిటీ అధ్యక్షులు శ్రీ కె. ఏ. నర్సప్ప విన్నవించుకున్నారు.

కర్నూలు, అనంతపురం జిల్లాల పారిశ్రామిక పేత్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో, ప్రత్యేకించి రాయలసీమ ప్రాంతంలోని ప్రజల చారిత్రక లేకక్షోవడమే యీ ప్రాంతంలో పారిశ్రామిక వెనుకబాటుతనానికి కారణమన్నారు. ఈ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలగజేసే సౌకర్యాలను వినియోగించుకొనేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని ఆయన అన్నారు.

ఆగస్టు 3, 4 తేదీలలో జరుగనున్న కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల పారిశ్రామిక పేత్తల మహాసభకు కార్యక్రమం రూపొందించేందుకు యీ సమావేశం జరిగింది.

లారీల ఢీ: వ్యక్తి మృతి

విజయవాడ, జులై 16

ఈనెల 14 వ తేదీ రాత్రి 12 గంటలకు విజయవాడనుంచి మచిలీపట్నంవైపు వస్తున్న ఒక లారీని, మరొక లారీ పోరంకి వద్ద ఢీకొనగా లారీ డ్రైవరుగా ఎక్కి ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. లారీడ్రైవర్‌కు గాయాలు తగిలాయి. రికాన్న లారీ ఆగకుండా వెళ్ళిపోయింది. పోలీసులు దానికోసం గాలిస్తున్నారు.

విజయవాడలో హత్య

విజయవాడ, జులై 16

కుస్తీపట్టి యిద్దరు యువకుల మధ్య ఏర్పడిన అనూయ వారిలో ఒకరి హత్యకు దారితీసినట్లు తెలుస్తున్నది. నేటి ఉదయం యీ ఘటన జరిగింది.

శ్రీ యస్. బాబూరావు, శ్రీ సామ్రాజ్యం అనే యిద్దరు రైల్వే ఉద్యోగులు ఇటీవల కొన్ని కుస్తీ పోటీలలో పాల్గొన్నారు.

నేటి ఉదయం పోటీలు అయిన తరువాత వారిరువురూ రైల్వే తూర్పు, లుకింగ్ కార్యాలయం ప్రక్కన గల ఏ. డబ్ల్యు. ఐ. కార్యాలయానికి వెళారు.

అక్కడ శ్రీ సామ్రాజ్యం హఠాత్తుగా శ్రీ బాబూరావు గుండెలో కత్తితో పొడిచాడని తెలుస్తున్నది.

శ్రీ బాబూరావును ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళుతుండగా మరణించాడు. శ్రీ సామ్రాజ్యం వారి అయ్యాడు.

సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ మురళీధర్ కేసును నమోదుచేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు. (వి. వి.)

జులై 22 న పార్లమెంట్ సమావేశం

న్యూఢిల్లీ, జులై 15

పట్టణ ఆస్తులపై గరిష్ట పరిమితి, ద్రవ్యోల్బణం తదితర అంశాలపై జులై 22 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశంలో ప్రధానంగా చర్చ జరుగుతుందని తెలుస్తున్నది.

పట్టణ ఆస్తుల గరిష్ట పరిమితి బిల్లుతో సహా, ఇటీవల జారీచేసిన 7 ఆర్డినెన్సుల స్థానే ఈ సమావేశంలో బిల్లులు ప్రవేశపెడతారు.

ద్రవ్యోల్బణంవేగంతో యిటీవల జరుపబడిన రెండు అఖిలపక్షాల, ఇన్కోర్డినేషన్ కమిటీ సమావేశాల్లో మూడు రోజులపాటు పాల్గొన్నారు. జారీచేసిన ఆర్డినెన్సు అత్యవసర వస్తువుల చట్టంక్రింద శాసన శక్తి ఉన్నప్పటికీ పార్లమెంటు సమావేశమైనప్పుడు దీనికి ఆమోదం పొందటం అవసరం.

పట్టణ ఆస్తులపై గరిష్ట పరిమితి

కాంగ్రెస్ కార్యవర్గం డిమాండ్

న్యూఢిల్లీ, జులై 14

పట్టణ ఆస్తులపై గరిష్ట పరిమితి చట్టాన్ని వెంటనే రూపొందించాలని కాంగ్రెసు కార్యవర్గం డిమాండు చేసింది.

కార్యవర్గం ఎ. ఐ. సి. సి. కి పంపించే ఆర్థిక తీర్మానాన్ని ఆమోదించి పత్రికలకు విడుదల చేసింది.

ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొనేందుకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి యిటీవల బెంగుళూరులో చేసిన సూచనను పట్టి హర్షం ప్రకటిస్తూ ద్రవ్యోల్బణాన్ని అరికట్టటం అత్యంత ప్రాధాన్యతగల అంశంగా పరిగణించాలని, పురోగతికి సుస్థిరతకు యిది చాల పెద్ద ప్రమాదమని కార్యవర్గం పేర్కొంది. వేతన స్తంభన అర్డినెన్సును కార్మికవర్గ వ్యతిరేక చర్యగా పేర్కొనటం మందిదికాదని తీర్మానం తెలిపింది.

ప్రధానమంత్రి సూచనల అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కార్యాచరణ కార్యక్రమాలను రూపొందించాలని కార్యవర్గం కోరింది.

గుప్త ధనం ప్రమాదాన్ని ఎదుర్కొనాలని, ప్రజల సహకారంతో దేశవ్యాపిత దొంగదిబ్బల వెలికితీత కార్యక్రమాన్ని చేపట్టాలని తీర్మానంలో పేర్కొన్నది.

అభివృద్ధి ప్రయోజనాలను పొందినవర్గాల నుండి అదనపు వనరుల సమీకరణ ఉద్దేశించిన విధాన చర్యలకు తీర్మానంలో పూర్తి తోడ్పాటును ప్రకటించారు.

ప్రభుత్వ, ప్రయివేటురంగాలు అప్పితంగా ఆర్థిక, ద్రవ్యక్రమశిక్షణను పాటించాలని కోరుతూ బ్యాంకులలో పెద్ద భాగాలను జాగ్రత్తగా పరిశీలించాలని తీర్మానంలో కోరారు.

వ్యవసాయ, పరిశ్రమలలో ఉత్పత్తి పెంచాలని కోరుతూ ముడిపదార్థాల కొరత నిరోధానికి గట్టి సంపదీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఆహారధాన్యాలు, వాణిజ్యపంటల దరల నిర్వహణం ప్రజాస్వామ్యం అరికట్టే దిశలో సుంకాలని కోరింది.

పట్టణ, పారిశ్రామిక ప్రాంతాలలో కార్డు పద్ధతిపై సరసాలను క్రమబద్ధం చేయాలని, అవసరాలను తీర్చేందుకు అవసరమైనన్ని నిత్యావసరాలు పుంచుకోవాలని తీర్మానం కోరింది. అలాగే మిగతా ప్రాంతాలలో ఇజారా వర్గాలను నిలుపుచేసి కార్డుల పద్ధతిపై చౌక దుకాణాలద్వారా పంపిణీని కొనసాగించాలని కార్యవర్గం కోరింది.

శ్రీ నగర్‌లో ఘర్షణలు

శ్రీ నగర్ జులై 16

శ్రీ నగర్‌లోని నవకాదల్ ప్రాంతంలో ఈ రోజు ఉదయం పేళ్ళ అల్లరులు ఆందోళనలు, మహమ్మదీయులకు మధ్య సంఘర్షణలు జరిగినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

గత శుక్రవారంనుండి ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ రోజు ఘర్షణలో రాష్ట్ర పోలీసులు పాల్గొన్నారు. పోలీసులు దౌర్జన్యం చేసుకొన్నారు.

రజబలి విమర్శ

(1 వ పేజీ తరువాయి)

వున్నప్పుడుకొంతన్యాయం జరిగివుండవచ్చు. కాని ముఖ్యమంత్రిగా అన్యాయాన్ని నాలుగు కాళ్ళతో పరుగుతీయిస్తున్నారు. పోలీసుల దౌర్జన్యకాండను రాజకీయపార్టీలను అణచడానికి వుపయోగిస్తున్నారని శ్రీ రజబలి తీవ్రంగా విమర్శించాడు.

పోలీసులు ప్రజలను పిడ్డలలాగా కాల్చివేస్తున్నారు. తాము చేసే అక్రమాలన్నింటిని ఆత్మరక్షణ పేరుతో సమర్థించుకుంటున్నారని విమర్శించాడు.

దౌర్జన్యాలకు పరాకాష్ఠ

ఒకరి మర్మస్థలాలను మరొకరి నోటిలో పెట్టించి చిత్రహింసలకు గురిచేసిన మాజీపీడు పోలీసుల వికృత కార్యాలను వివరిస్తూ ఈ ప్రభుత్వాన్ని నాశి ప్రభుత్వం అనాలా: లేక మరేమైనా అనాలా! అని అయన ప్రశ్నించాడు.

తెనాలి బాలూకా తూమని గ్రామంలో పేద ప్రజల నాయకుణ్ణి హింసలకు గురిచేసిన ఘటనను పైకాదిక కార్యగా అభివర్ణిస్తూ, ఇటువంటి కార్యలకు పాల్పడిన పోలీసు యస్. ఐ.పై వెంటనే చర్య తీసుకోవాలని అయన డిమాండ్ చేశాడు.

బి. జి. పి. కార్యాలయానికి ఎదురుగానే పెద్దజూదం నడిచే కేంద్రంవుంది. మన సి.బి.డి.లు దీన్నిమాత్రం నిరోధించలేరు. వీరి కార్యక్రమమంతా కమ్యూనిస్టు కార్యకర్తల కదలికమీదే వుంటుందని విమర్శించారు.

జూదగృహాల్లో వాటాలు

పోలీసు ఉన్నతాధికారులకు జూదగృహాలలో వాటాలు వున్నాయి. పేకు, వివరాలు విచారణకు యివ్వమంటే అందుకు సిద్ధంగా వున్నామని అయన అన్నారు.

సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలను పాతికవేల రూపాయలకు నందిపెడుతున్నారని, ఈ శాఖలో లోగ విలాసాల గురించి చెప్పనక్కర లేదని అన్నారు.

ఎప్పటికప్పుడే వీరిని మాడుస్తూ వుంటారు. అంటే దార్మినాడు నుండి నాంపల్లికి, నాంపల్లినుండి మల్కాజ్‌గిరికికాదు. కవ్వం పెట్టి వల్లచేసినలాగా ఆంధ్రదేశం మొత్తం కిప్పాలి అని అయన అన్నారు.

కాంగ్రెసు పక్షులు ఈ శాఖ చాలా బాగా వుందని చెప్పడం ఆశ్చర్యకరంగా వుంది.

దొంగ సారా పట్టుకొస్తున్న వారిని గురించి, మంత్రికి ఫిర్యాదు చేశాము కాని ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

జయంతిలాల్ అండ్ కంపెనీ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుచున్నది. పాలక వర్గానికి ఇష్టంకొలది డబ్బు కురిపించడం వల్ల ఆ కంపెనీపై చర్య తీసుకునేందుకు సిద్ధంగాలేదని విమర్శించాడు.

నక్సలైట్లు పేరుతో అమాయకులయిన కోయలను హింసిస్తున్నారు. వెంటనే పోలీసు కాంపులను ఎత్తివేయాలి. ఇల్లెందు ప్రాంతం నీ, బి. హెచ్. తప్పిదాలు చేస్తున్నారు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యా తీసుకోలేదు.

జైళ్ళ పరిస్థితిని మెరుగు పరచాలని, ఖైదీలకిచ్చే ఆహారాన్ని ఎక్కువ చేయాలని శ్రీ రజబలి విజ్ఞప్తి చేశాడు.

రామశర్మ విమర్శ

అంతకుముందు కమ్యూనిస్టు పక్షులు శ్రీ సి. రామశర్మ ప్రసంగిస్తూ పోలీసులు ప్రజలపట్ల అక్రమంగా ప్రవర్తించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసుల ద్వారా నక్సలైట్ ఉద్యమాన్ని అణచలేరని యువకులలోని నిరుద్యోగం, అసంతృప్తిని తొలగించడానికి ప్రయత్నించాలని తెలిపారు. పోలీసులు హరిజనులపై జరుపుతున్న దాడులకు ఉదాహరణగా హుజూర్‌నగర్, దేవరకొండలలో జరిగిన ఘటనలను అయన వివరించారు.

శ్రీ వీరప్ప (కాం): కోర్టులలో ఆరువిట్ ఫీజును తొలగించాలి. కరీంనగర్ టౌన్ పోలీసుస్టేషన్ ఏర్పాటుచేయాలి.

శ్రీ ఏ: శ్రీరామమూర్తి (ఎ. పి. పి.): పోలీసు డిపార్టుమెంటు యొక్క ప్రభుత్వం చిన్నచూపు చూడడంవల్లనే లంచగొండితనం అధికమైపోయింది. అవినీతి నిరోధక శాఖను పోలీసు శాఖనుండి విడదీయాలి.

శ్రీ అప్పన్నదొర (కాం): పోలీసు కానిస్టేబుల్‌నుండి యస్. ఐ. వరకు వారి ఆర్థిక పరిస్థితును మెరుగు పరచాలి. వివరణ మీదనే ఈ శాఖలో ప్రమోషన్లు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ శ్రీనివాసులురెడ్డి (యస్.డి.యస్): గూడూరులో పదార్థినెట్ కోర్టును ఏర్పాటు చేయాలి. అన్ని జైళ్ళలో కూడా "సి" క్లాస్ ఖైదీలకు భోజనం పరిగా అందటంలేదు. జీవితఖైదీలకు కనీస పొష్టికాహారాన్ని సరఫరా చేయాలి. వున్నదున్నట్టి అగ్నిమాపక కేంద్రాలను పక్షపాతంగా నిర్వహించాలి.

కుమారి కమల (కాం): అయిదవ నెంబరు ప్రజలతో అన్యాయంగా వ్యవహరించిన పోలీసు శాఖకు డబ్బు తేటాయించాడు. వీరి ఎత్తిపొడి ఇంతే కేసు నేనినట్లుగా వుంది.

యస్. బాలరెడ్డి(ఎ.డి.యస్.): 1848లో కమ్యూనిస్టు నాయకులు శ్రీ యస్. ఎ. డాంగే కార్మికవర్గాలపై సుదీర్ఘ ఉపన్యాసం యిస్తూ సమాజంలో 80 శాతంవుంది దోచుకోబడేవాడు, 20 శాతం మంది దోచుకునేవాడు వుంటారని చెప్పారు కాబట్టి ఎక్కడా పొరపాటు లేకుండావుంటామని చెప్పుకోవడం పొరపాటు మన ప్రభుత్వం పోలీసులను సమర్థిస్తూ ఎక్కడా పైభరిని అవలంబిస్తున్నది. శాంతి భద్రతలను ప్రభుత్వమే అంతరాయం కలిగిస్తున్నది. పోలీసులు చెప్పిందే వేదవాక్కని పోలీసులలో రాజ్యమేలుతావని అనుకోవడం భ్రమ. మన రాష్ట్రంలోనే రమాకాంత్ భాసమ్ రిజ్జీ ఉదాహరణగా వున్నారు.

సలావుద్దీన్ ఓ. వాసీ (మజిస్): రిజ్జీ లాగే వారికి లైసెన్సుల పద్ధతి రద్దు చేయాలి. వేశ్యాగృహాలనుండి, క్లబ్బులనుండి, ఇతర అనవిధి పద్ధతులను అనుసరించే వారినుండి పోలీసు అధికారులే డబ్బులు తీసుకొని వారినవసులు సక్రమంగా జరగటానికికోడ్పడుతున్నారు.

శ్రీమతి శశ్వతీదాయ్ (దివిక్): పోలీసు శాఖ ఎడల ముఖ్యమంత్రి ప్రదర్శనపూర్తిగా మారాలి. ఆ శాఖలోనే అధికశాతం ఉద్యోగులు అందగొండులుగా వున్నారు.

బి. దామోదరరావు (ఇం) ప్రభుత్వ విధానమే నక్సలిజాన్ని పుష్టిస్తున్నది. నక్సలిజం పోలీసు దౌర్జన్యంతోపోదు. దానికి కారణాలు తమకొక్కని నిర్మూలించాలి. ప్రతి పోలీసు స్టేషన్ యస్. ఐ. ఒక ఐ. పి. యస్. అధికారిగా నిరంతరంగా ప్రవర్తిస్తున్నారు.

శ్రీమతి శాంతాబాయి (కాం) నగరంలోని క్లబ్బులపై చర్యలు తీసుకోవాలని కోరారు. చర్చలో శ్రీ లోకనారాయణయు మాట్లాడారు.

ముఖ్యమంత్రి సమాధానం

మారిన పరిస్థితులకు అనుగుణంగా పోలీసు శాఖలో జారీ ప్రవర్తనలో మార్పులు రావాలి పోలీసు శాఖ పనితీరుమెరుగుపడుతుందని ముఖ్యమంత్రి జలగం వెంగళరావు అన్నారు.

పోలీసుశాఖ పట్టుపై రెండు రోజుల పాటు జరిగిన చర్చకు అయన సమాధానమిచ్చారు.

పాలకేళ్ళ సర్వేసుకు రికార్డ్ మెంట్

50 వేలున్న కానిస్టేబుళ్ళ సంఖ్యను తగ్గించాలనుకున్నాం. కొద్ది కాలంలో క్రింది స్థాయి పోలీసు ఉద్యోగులకు జీతాలు పెంచే విషయం పరిశీలించగలమన్నారు. వారిలో 60 శాతం వయసులేదా 25 ఏళ్ళ సర్వీసున్న వారితో పదవీవిరమణ చేయించేవిషయం పరిశీలించాలని కమిటీ నియమించే విషయం యోచిస్తున్నామన్నారు.

"పంచుకుంటో ఉన్న జబ్బులన్ని పోలీసు శాఖ అన్నారని ఒప్పుకుంటాను బాగా చేశారో అందికాబట్టి మరికొంత మెరుగుగానే ఉండొచ్చు. ఇది యువధర్మరాజు తీపాట్టు పెడతాడు" అన్నారు.

ఇది పోలీసు రాజ్యమని పేర్కొనేసిన సభ్యులకు తగిన సమాధానం చెప్పారు.

శ్రీ మద్దుకూరికి అస్వస్థత

విజయవాడ, జులై 16

ఆంధ్ర రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ నిర్మాతలలో ఒకరైన శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు అస్వస్థులై కొన్నాళ్ళుగా గుంటూరు జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుకున్నారు.

అభ్యుదయ సాహిత్యోద్యమానికి, ప్రజానాట్యమండలికి పునాదులువేసిన శ్రీ చంద్రశేఖరరావు త్వరగా కోలుకొని, తిరిగి ఆ ఉద్యమాలపునర్నిర్మాణానికై జరుగుతున్న కృషికి తగిన ప్రోత్సాహం యివ్వాలని ఆశిస్తూ మొన్న జరిగిన కృష్ణాజిల్లా అ.ర.సం. మహాసభ తీర్మానం చేసింది.

చదలవాడ వ్యవసాయ కార్మికుల విజయం

చదలవాడ, జులై 15

గత నెల 28వ తేదీన తెనాలితాలూకా చదలవాడ, కాకర్ల మూడి గ్రామాలలో వ్యవసాయ కార్మికులు గ్రామ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన సమావేశమై వ్యవసాయ తదుణంలో కూలిరేట్లు విషయంపై చర్చించుకొని ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు చేయుటకు మగవారికి రు. 6 బు., ఆడవారికి రు. 5 లు కూలి రేటు సంపాదించుకొనుటకు నిర్ణయించుకొన్నారు. గ్రామంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు కలసి సమావేశమై మగవారికి రు. 5.50లు, ఆడవారికి రు. 4-50 చొప్పున, ఉదయం 6-00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చేయుటకు రు. 8.00 చొప్పున యివ్వడానికి నిర్ణయించుకొన్నారు. ఈ సమావేశంలో చదలవాడ గ్రామంలోని మూర్కిస్టులు కూడా పాల్గొన్నారు.

తీవ్రవాదులచే ఒక వ్యక్తి హత్య

హైదరాబాద్, జులై 15

పాయదులైన తీవ్రవాదులు నలుగురు యీ నెల 13 వ తేదీ రాత్రి 9-30 గంటలకు వెంకటాపురం (గ్రామం వెళ్ళి శ్రీ గొందోసి రాంరెడ్డి (40 సం॥)ని యింట్లో నుండి బైటకు పిలిచి తుపాకితో కాల్చి చంపారు.

ఈ గ్రామం ఖమ్మంజిల్లా బూర్గంపాడుకు అడు కిలోమీటర్ల దూరంలో వుంది.

ఆత్మహత్య

బొంబాయి, జులై 16

శ్రీమతి షాలిని అజిత్ రాథోడ్ అనే శ్రీ నిన్న విషంతిని ఆత్మహత్య చేసుకున్నది. కొద్ది మాసాలక్రితం అమె భర్త రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. వీరిద్దరు యువకులు.

ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రోజు అజిత్ రాథోడ్ హిందీ సినిమా "లైలా మజ్నూ" చూసినందున పోలీసువర్గాల కథనం.

సభలు - సమావేశాలు

ఈ నెల 25 వ తేదీ రాత్రి 10 గంటలకు రాజమండ్రిలోని శ్రీ ఉమారామారిం గేశ్వర ఓపెన్ థియేటర్‌లో శ్రీ దాసా రామనాథశాస్త్రి, శ్రీ దాసా రాధాకృష్ణమూర్తిచే సాయాన దానం జరుపబడుతుంది.

విమర్శను తిరస్కరిస్తూ:

"ఇది శ్రేయోరాజ్యం, అత్మవిశ్వాసం కలిగిన మనిషిని గనక పోలీసు లమీల ఆధారపడవలసిన అవసరంలేదని భావించాను. అందుకే మంత్రివర్గం ఏర్పాటుకు ముందున్న పోలీసునంతా ఇతర రాష్ట్రాలకు పంపించేశాను" అన్నారు.

దురదృష్టవశాత్తు జరిగిన ఒకటి రెండు ఘటనలు మినహాస్తే సంతా ప్రశాంతంగా ఉందని చెప్పాడు. పోలీసులు భూస్వాముల తరఫునఉండి పేదలపై కాల్పులుజరిపారన్న విమర్శనుకూడా ఆయన విచారించాడు. "ఒక్కో నెల్లిపర్ల ఘటనతప్ప మరేమీలేదు. ఈ ఘటనకు చింతిస్తున్నాను" అని చెప్పారు. తన విచారాలకు అనుగుణంగానే పోలీసుశాఖ ఉండనికూడా తెలిపారు.

పోలీసుశాఖ నాలుగుపాదాలా దర్శనంతో సదుస్సుందనుకోను. బిలాలు పెంచినంత మాత్రాన అందగొండితనం తగ్గిపోతుందన్న మాటతో ఏకీభవించడోను. నాకు తెలుసు, కనుదర్శిడుకు విదాయితీసుకుంటుగా, పెద్ద అధికారుల్ల అందగొండిగా ప్రవర్తించినసంగతి. పేర్లు చెప్పమంటే చెపుతాను."

"ఎవరూ చూసేవారులేక పోలీసుస్టేషన్లకు సబ్‌ఇన్‌స్పెక్టర్లు గమ్మున్నదుమాదిరిగా వ్యవహరిస్తున్నారు. జూదం, వేశ్యాగృహాలు నడవడంలో పోలీసుల హస్తం ఉంది. పెద్ద పెద్ద బారు అంక్షలుపెట్టినట్లే చర్యలు తీసుకుంటాం.

హరిజనులపై అత్యాచారాలను అక్కడక్కడ కొందరుమంది మూర్ఖులు జరుపుతున్నారు. వారిపై చర్యలు తప్పవు. ఈ ఘటనల విచారణకు సబ్‌ఇన్‌స్పెక్టర్పై ఆధారపడడోను. కలెక్టర్, పోలీసు సూపరింటెండెంటులు వెళ్ళి విచారించాల్సిందిగా ఆదేశిస్తాను. ప్రభుత్వ సలహాదారు, ముఖ్యమంత్రులు జారీచేసిన ఆదేశాలు సమసరించి తప్పనిసరిగా చర్యలు తీసుకొంటాను అన్నారు.

పక్కరైట్లు కొంతమంది పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకమని మధ్యప్రదేశ్‌లో జరిగిపోయిందొంగబాగా జరారని ఆరోపించారు. వారి పట్ల కఠినంగా వ్యవహరించక తప్పదని అన్నారు.

త్వరలో ద్రవ్యోల్బణం నిరోధానికి చర్యలు

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం రూపకల్పన

న్యూఢిల్లీ, జులై 15

ద్రవ్యోల్బణ నిరోధక చర్యలు కొన్నింటిని కేంద్ర ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లో ప్రకటించవచ్చునని తెలుస్తోంది.

ఈరోజు సమావేశమయిన కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘం యీ చర్యలకు తుదిరూపు మిచ్చింది. అర్డినెన్సుల రూపంలో యీ చర్యలను ప్రకటించవచ్చునని తెలుస్తోంది.

డివిడెండ్ల పంపిణీపై వివరణయిస్తూ మరో అర్డినెన్సు

మిగులు లాభాలను డివిడెండ్లరూపంలో పంపిణీచేయటంపై పరిమితి విధించటంపై వివరణయిస్తూ రాష్ట్రపతి ఈరోజు మరో అర్డినెన్సు జారీ చేశారు.

వస్తులవిదింపు అనంతరం వచ్చే లాభాలకే జులై 6వ తేదీ అర్డినెన్సు వర్తిస్తుంది.

ఈ రోజు అర్డినెన్సులో దీనిపై వివరణ యివ్వటం జరిగింది. ఆదాయపు పన్ను చట్టంక్రింద ఏడేళ్ళలోపైనా దెల్లించవలసిన పన్నులు మినహాయించిన తర్వాతనే లాభాలు పంపిణీపై పరిమితి వర్తిస్తుంది.

కంపెనీల చట్టంలోని 205 సెక్షన్ ప్రకారంతప్పనిసరిగా మినహాయించేందుకు యీ రోజుఅర్డినెన్సు అవకాశం కల్పిస్తుంది.

జులై 6 వ తేదీ అర్డినెన్సులో నికర లాభాలు కంపెనీల చట్టంలో 349,350 సెక్షన్ల ప్రకారం నిర్వచించటం జరిగింది. సెక్షన్ 349 నికరలాభాలను వివరవస్తువులకింద మినహాయించవచ్చును. అయితే ఆదాయపు పన్ను మినహాయించేందుకు అవకాశం లేదు. ఈరోజు జారీ చేసిన అర్డినెన్సులో నికర లాభాలను ఆదాయపు పన్ను లేక యితర పన్నులు మినహాయించిన తర్వాత వచ్చేదిగా పేర్కొనటం జరిగింది.

నూతన అర్డినెన్సు జులై 6 వ తేదీ నుండి అమలులోకి వస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు యింజనీరింగ్ డిపార్టుమెంటు

సూపరింటెండింగు ఇంజనీరు [పబ్లిక్ హెల్తు] వారి ఆఫీసు

అమెండ్‌మెంటు టెండరు నోటీసు

నెం. 4050/74-7/DB/D6/Dt 2-7-74

ఈ దిగువ సూచించబడిన పనుల కొరకై టెండర్లు పిల

కడప జిలా రామన్న పల్లి భూస్వాముల గూండా గిరి

బంధ విగ్రహం ఆవిష్కరణ

గుంటూరు, జులై 14

గుంటూరు రెజిస్ట్రేషన్ ఉద్యోగుల సాంస్కృతిక క్లబ్ హాలులో బుద్ధ విగ్రహాన్ని రాష్ట్ర రెజిస్ట్రేషన్ డైరెక్టరు శ్రీ ఎం. అరుణాచలం యిటీవల ఆవిష్కరించారు.

పోలీసు పోయినది

ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా, మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు

శ్రీ పెనుగొండ కాశీవిశ్వనాథం; మాచే జారీచేయబడిన నెం. 12928614 రు. పాలసీ పోయినట్లు నోటీసు యిచ్చినందున ఈ లేదీనుండి ఒక నెలలోగా మాకు ఎట్టి అక్షేపణలు రావిచో డూప్లికేటు పాలసీ జారీ చేయగలము.

మచిలీపట్నం. (సం.) ఎస్. టి. రాజు, 14-7-74. డివిజనల్ మేనేజరు.

రు.10 వేలవిలువగల ఎరువుల పట్టివేత

విజయవాడ జులై 16

పర్మిట్ లేకుండా విజయవాడ నుంచి ఎరువులను రహస్యంగా యితర ప్రాంతాలకు తరలింపబడుతున్నాయని సమాచారం అందటంతో కొత్తపేటచౌక్‌లోగల ఒకగోడౌన్‌పై పోలీసులు దాడిచేసి రు. 10000 విలువగల ఎరువులను పట్టివేశారు

పోలీసులు దాడి చేసే సమయానికి లారీలోకి 59 బస్తాలు ఎక్కించారు. మరో 66 బస్తాల ఎరువుల గోడౌన్‌లో వున్నాయి.

ఈ మొత్తం ఎరువులను, లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

ఈ సందర్భంగా లారీ డ్రైవరితోసహా నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.

పట్టణ డి. యస్. పి. శ్రీ వి. రామచంద్రుడు పర్యవేక్షణలో సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. రామమూర్తి, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. శ్రీనివాసరావు ఈ దాడి జరిపారు.



భూస్వాములు తగులపెట్టిన హరిజనవాడలో ఒక భాగం

భూస్వాముల చిత్రహింసలకు గురైన హరిజన స్త్రీలు

కిరోసిన్ పోసి తగులపెట్టిన అంబారపు సుబ్బయ్య పైర్లబండి

వీరవాసరం గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా, భీమవరం తాలూకా, వీరవాసరం గ్రామ పంచాయితీ మీనియర్సు సిబ్బందికి 1974-75 వ సంవత్సరమునకు భాడీ కాకి యూనిఫారం దుస్తులు సప్లైచేయుటకు మరియు, ఈ దిగువ పనులుచేయుటకు ది. 30-7-1974 తేదీ మంగళవారం సాయంత్రం గం॥ 3.00 ల వరకు సీలువేసిన టెండర్లు కార్యనిర్వహణాధికారిచే గాని, లేక వారి అనుమతిపొందిన వారిచే గాని పంచాయితీ కార్యాలయమునందు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం గం॥ 4.00 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరవబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలెను.

వరుస నెంబరు	పని వివరం	ఎస్టిమేటు రూ.	డిపాజిట్టు రూ.
1.	దుస్తులు సప్లై చేయుటకు		75.00
2.	2 వ నెంబరు మార్కెట్టు షెడ్డు రిపేరుచేయుట	5,000-00	250-00
3.	5 వ నెంబరు మార్కెట్టు షెడ్డు రిపేరుచేయుట	5,000-0	250-00
4.	యెల్లమ్మ మంచినీటి చెర్వుకు నీరు వచ్చే బోదె, నీరు పోయే బోదె మొదలగు పనులుచేయుట	5,000-00	250-00
5.	కోనేటి చెర్వుకు దక్షిణం వైపు గట్టుకు మట్టివేసి చేసి, గోడ కట్టుట	1,900-00	45-00
6.	తూర్పు చెర్వు మంచినీటి చెర్వుకు రెండు చోట్ల చీడీలతో రేవులు కట్టుట	5,000-00	250-00

స్థలము - వీరవాసరం, తేది - 15-7-74

[సం.] యస్. రాధాకృష్ణ, కార్య నిర్వహణాధికారి.

ఎయిర్ మెన్ లిక్రూట్ మెంట్

ఎలక్ట్రీషియన్ & వెల్డర్ మెకానిక్స్ (గ్రూప్ I), ఇతర సాంకేతిక ట్రేడ్స్ (గ్రూప్ II), సాంకేతికంకాని ట్రేడ్స్ (గ్రూప్ III) నుండి V వరకు) కొరకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎయిర్‌మెన్ రిక్రూట్ మెంట్ ఎయిర్ పోర్స్ రిక్రూటింగ్ ఆఫీస్, ఎయిర్‌పోర్స్ స్టేషన్, బేగంపేట (బ్రాంచ్‌వల్లి వద్ద) హైదరాబాద్-500019 వద్ద 28-7-1974 ఉదయం 8 గంటలకు జరుగుతుంది.

అర్హత: అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారుమాత్రమే అయిఉండాలి.

వయస్సు: (1) గ్రూప్ I: 16-6-1952 మరియు 16-6-1956 మధ్యపుట్టినవారు.

(2) గ్రూప్ II నుండి V: 16-1-1955 మరియు 16-1-1958 మధ్యపుట్టినవారు.

విద్యార్హతలు: ఎలక్ట్రీషియన్ (గ్రూప్ I) కేంద్ర ప్రభుత్వ సర్టిఫికేట్ పరీక్షలో రిక్రూట్ అవడానికి రాష్ట్ర పాలిటెక్నిక్ నుండి కనీసం రెండవ తరగతి డిప్లొమా లేదా ఐ. టి. ఐ. నుండి రెండవ తరగతి జాతీయ అప్రెంటిస్ షిప్ కోర్సు సర్టిఫికెట్ (భారత ప్రభుత్వంచే గుర్తింపబడినది). డిప్లొమా సర్టిఫికెట్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అయిఉండాలి. II వెల్డర్ మెకానిక్స్ (గ్రూప్ I): ఎలక్ట్రికల్స్ ఒక సబ్జక్టుగా పెరికమ్యూనికేషన్ / రేడియో / ఎలక్ట్రికల్స్ / ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పరీక్షలో డిప్లొమా లేదా బ్రిటిష్ రేడియో ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ గ్రాడ్యుయేట్‌షిప్ ఇంటర్మీడియెట్ పరీక్ష లేదా పెరి కమ్యూనికేషన్ ఇంజనీర్సు (ఇండియా లిమిటెడ్ గ్రాడ్యుయేట్‌షిప్‌యొక్క ఇంటర్మీడియెట్ పరీక్ష. (III) ఇతర సాంకేతికం కాని ట్రేడ్‌లు: మెట్రిక్ లేదా దానికి సమానమైనది. సాంకేతికట్రేడ్‌లకు భౌతిక, రసాయనశాస్త్రాలు, గణితంఅవసరం. అన్ని ట్రేడ్‌లకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం (వ్రాయడం, మాట్లాడడం)అవసరం.

కనీస శారీరక అర్హతలు: ఎత్తు: ఎమ్. టి. డి. ట్రేడ్ 165.10 సెం. మీ, జి ఎ ఎస్/ఎ - 175 సె. మీ, జి. టి, బి 167-64 సెం. మీ. ఇతర ట్రేడులు 152.40 సెం. మీ. బరువు: 47.07 కిలోలు. వక్షం: 76.20 సెం. మీ. 81.28 సెం. మీ. వరకు పెరగంగలది. కంటిచూపు, వినడం, ఆరోగ్యం మామూలుగా ఉండాలి. చెవులలో గులిమి వుండరాదు.

సర్వీస్ నియమనిబంధనలు: రిజర్వు సర్వీస్‌లో 3 సంవత్సరాలతో 15 పనిసర్వీసులరెగ్యులర్-55 సంవత్సరాలవయస్సువరకుపొడిగింపబడవచ్చును

శిక్షణకాలంలో జీతభత్యాలు: గ్రూప్ I: మొత్తం నెలకు రూ. 203 శిక్షణ పొందినతరువాత నెలకు రు. 230, మాస్టర్ వారెంట్ ఆఫీసర్ వరకు ప్రమోషన్ వచ్చినతర్వాత నెలకు రు. 512/-.

గ్రూప్ II నుండి V: మొత్తం: శిక్షణకాలంలో రు. 150 నుండి రు. 158 (నెలకు) శిక్షణకాలం తర్వాత నెలకు రు. 175 నుండి రు. 215 మాస్టర్ వారెంట్ ఆఫీసర్ తరువాత రు. 416 నుండి, రు. 483 వరకు పెరుగును (కేటాయించబడిన గ్రేడ్, గ్రూప్ అనుసరించి) అదనంగా ఉచితంగా ఆహారం, వసతి, మొదటిసారిగా బట్టలు, వైద్యం, అటలు. కావలసిన సర్టిఫికెట్లు: (ఎ) మెట్రిక్/ఎస్. ఎస్. సి. / హైస్కూల్ ఎస్. సి. /ఎస్. ఎస్. ఎల్. సి (అసలు లోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్, మార్కులు వ్రాతం/మార్కులు మెమొరాండం పాసింజనర్ సర్టిఫికెట్లు & బ్రాన్చ్‌పర్ సర్టిఫికెట్లు అనుమతింపబడవు (బి) ఐ.టి.ఐ. అభ్యర్థులుఅసలు డిప్లొమా సర్టిఫికెట్/జాతీయ అప్రెంటిస్ షిప్ సర్టిఫికెట్ లేదా. బ్రిటిష్ రేడియో ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ (గ్రాడ్యుయేట్‌షిప్ యొక్క ఇంటర్మీడియెట్ పరీక్ష సర్టిఫికెట్ లేదా పెరికమ్యూనికేషన్ ఇంజనీర్సు (ఇండియా) గ్రాడ్యుయేట్‌షిప్ యొక్క ఇంటర్మీడియెట్ పాస్ సర్టిఫికెట్, (సి) గజెటెడ్ ఆఫీసర్/ప్రధానోపాధ్యాయుడు/ సివిల్ జడ్జి, గజెటెడ్ అధికారిల్లో వంతకం చేయబడిన కారక్టర్ సర్టిఫికెట్ (డి) ఆంధ్రప్రదేశ్ కాకుండా ఇతర రాష్ట్రాలలో ఉన్నవారు తమ క్రింది సర్టిఫికెట్లు పంపాలి. (1) తల్లి దండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్నట్లయితే, ఆ మేరకు ప్రధాన కార్యాలయం/బ్రాంచ్ ఆఫీస్ నుండి సర్టిఫికేట్. (2) శాశ్వతంగా అక్కడే ఉండిపోయినట్లయితే ఆ మేరకు పస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ నుండి సర్టిఫికెట్. ఒకసారి తిరస్కరింపబడిన అభ్యర్థులు గడచిన పరీక్ష జరిగి 4 నెలలియితే తిరిగి హాజరు కావచ్చును. పెద్దలు 6 నుండి 8 రోజులు జరుగుతాయి. అభ్యర్థులు తమకు లాడ్జింగ్, లాడ్జింగ్ వసతులు ఏర్పరచుకోవాలి. తమ పెన్ను, ప్రామిసరీ కాగితాలు వారే తెచ్చుకోవాలి.

మాతృభూమికి సేవలో మంచి భవితవ్యానికై ఇండియన్ ఎయిర్ ఫోర్సులో చేరండి.

Davp-682 (132) /74

ఈ సంవత్సరము వరి నాట్లకు వడ కూలి ఉదయం 10, 11 గం॥ నుండి, పొలానికి వెళ్ళే ఎనికి. స్త్రీకి 4-5 రూ॥లు, పురుషులకు 6-7 రూ॥ వరకు ఆయా గ్రామాలలో నాట్లు ప్రారంభమునుండి కనీస కూలి పాటించుకోగలిగారంటే దీనికి కారణం. వ్యవసాయ కార్మికులు చైతన్య పూరితమైన ఐక్య సంఘటిత శక్తియేనని చెప్పాలి.

దీని కన్నా పిఠాపురి నూనెము నుండి ప్రారంభమైంది ఎటిపక్క (మెయిన్ లాండు) గ్రామాలలో ఈ సంవత్సరము ఫిబ్రవరిలో సంఘ కార్యకర్తలు వ్యవసాయ కార్మిక పేటలలో కేంద్రీకరించి 35 గ్రామాలలో 6125 మందిని సంఘ సభ్యులుగా చేర్చారు. మార్చి చివరి వారములో యానకల సంఘ ఆధ్వర్యాన, వైశాఖపై 5 దళాలు అధిక ధరల వ్యతిరేక ప్రచారముతో గ్రామాలన్నీ చుట్టివచ్చాయి. ఎప్రిల్ 2 వ తేదీ కాలూరులో పేద ప్రజలను సమీకరించి దళ్లపల్లిలో పెద్ద ప్రదర్శన, బహిరంగసభ జరిపి అధిక ధరల బారినుండి శ్రామిక ప్రజలు బయటపడటానికి ఉద్యమాన్ని ప్రారంభించాలని హెచ్చరిక చేయడమైంది.

ఇంతలో ఉద్యమానికి పూనుకున్నదకా అన్నట్లు దేశ వ్యాపితంగా కూలిరేట్ల సాధనకు, మే నెల మొదటి వారములో తెనాలి అఖిలభారత కూలి మహాసభ జరుపు విన్నయిందడింది. ఈ మహాసభకు జయప్రదము చేయటకు, హెచ్చు కూలిరేట్లు పాటించుటకు, ఐక్య ఉద్యమానికి పిలుపు విస్తూ ఏప్రిల్ 29, 30 తేదీలలో రెండు పాదయాత్రా దళాలు "కూలిరేట్లు పెంచిదలకు ఐక్య పోరాటానికు సిద్ధముకండని" "ఎర్రజండాకూలిదండుపాదయాత్రా దళాలు" వారము రోజులపాటు, ప్రచారము చేసుకుంటూ 64 గ్రామాలలో 151 వ్యవసాయ కార్మిక పేటలలో, మైక్ ప్రచారము, వీధి మీటింగులు, రాత్రి బహిరంగ సభలు జరుపుకుంటూ విస్తృత ప్రచారము గావించాయి. ఈ దళాలు తిరుగుతున్నపుడు, సంఘ కార్యకర్తల వద్దనున్న ఎర్రజెండా లను తీసుకొని, తమ పేలలో ఎగురవేసి, అంతా ఐక్యమై, సమ్మె యీ అధికధరల బారినుండి రక్షించుమని, ఆత్మోత్సాహంతో దళాలను సాగనంపారు.

ఈ కదలికలో ఒక్క దివి తాలూకానుండి తెనాలి మహాసభకు 41 గ్రామాలనుండి 14 మంది మహిళలతోపాటు 69 మంది ప్రతినిధులు, ప్రేక్షకులుగానైనా, పాల్గొన్నారు. మహాసభ చివరిరోజు ఈ తాలూకా నుండి పేలకొద్దీ వ్యవసాయ కార్మిక స్త్రీ పురుషులు తెనాలి మహాసభకు వచ్చి అత్యుత్సాహము పొందారు

కూలి రేటు సాధించుకోవాలని ఏప్రియల్ మే, జూన్ మాసాలలో రాష్ట్ర, జిల్లా తాలూకా సంఘాల ఆధ్వర్యాన, అట్టి ఐక్య ఉద్యమానికి పిలుపునిస్తూ రెండు సంఘాలు పేర్లతోను, మొత్తము 7 కరపత్రాలు, తాలూకాలో విస్తృతంగా పంచబడ్డాయి. మే నెల 15 నుండి. జూన్ నెలాఖరు వరకు తాలూకాలో సంఘ కార్యకర్తలు, విశాలమము లేకుండగా, గ్రూపు మీటింగులు, పేట మీటింగులు జరిపి ఒక కొత్త కదలికను వ్యవసాయ కార్మికులలో రేకెత్తించారు.

మె 21 వ తేదీనుండి 9 పెండర్లులోను, 13 గ్రామాలలోను, కూలి సంఘ కార్యకర్తల సమావేశాలు జరిగాయి ఇందులో 71 గ్రామాలనుండి 2240 మంది సంఘ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘ పిలుపు నందుకొని జూన్ 1 కూలి రేటు పెంచవలదినం" జరుపుమని యిచ్చిన పిలుపు మేరకు, వడకుదురు మంగళాపురం పెంటర్లలో కార్యకర్తల సమావేశాలు రాత్రి బహిరంగ సభలు జరిగాయి జూన్ 1న మంగళాపురంలో జరిగిన కార్యక్రమంలో అఖిలభారతకమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ బండ్ల రాజేశ్వరరావు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశాలు, బహిరంగ సభలలో పెద్ద యెత్తున వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. వంసారి సమావేశాలలో శ్రీ కార్మికులు గణనీయమైన సంఖ్యలో పాల్గొనుట ఒక ప్రత్యేకత

ఐక్య ఉద్యమాన్ని నిర్మించుటకు, జిల్లా, రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీల వెనుకనున్న ఉభయ సంఘాల ప్రకటనలు జాయింటు కరపత్రాలు వ్యవసాయ కార్మికులలో మూడవ ఉత్సాహోత్సాహాలు. మొన్న లాంటి ఒకటి రెండు గ్రామాలలో కాంగ్రెసు వెనకనున్న, వ్యవసాయ కూలి కార్యకర్తలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉభయసంఘాల అధ్యక్షులు, 4 సెంటర్లలో కార్యకర్తల సమావేశాలు, ఒక బహిరంగసభ కూడా జరిగాయి.

ధాన్యంఖర్చు 39.00 రూ॥లు, బియ్యం, కిలో రు 1.85 నుండి రూ 2.00 వరకు అమ్మబడు, ఇతర నిత్య జీవితావసర సరుకుల ధరలుదుక్కలంటూ పెరగటంతో వ్యవసాయ కార్మికులందరూ ఒక్కటిగా నిలబడి, కూలి సాధించుకోవాలని చైతన్యము పొందటము ఒక కొత్త విశేషం మొత్తాన్ని ఉత్సాహ ఎప్పుడు ఉభయసంఘాలు, ఒక వేదిక మీదికి వచ్చి పిలుపు యివ్వడం వ్యవసాయ కార్మికులలో అత్మ విశ్వాసం పెరిగి గట్టిగా నిలబడటానికి దోహదపడ్డింది.

నడకుదురు పెంటరు గ్రామాలలో శ్రీ, పురుషులు 6-7 రూ. కనీస కూలి పాటించుకోవాలనియు, మంగళాపురము పెంటరు గ్రామాలలో శ్రీ. పురుషులు 5, 6 రూ. కనీసకూలి సాధించుకోవాలని. అట్లే, కూలి పూడి, విరుమోలు, పుంతపాలు, పెద కళ్ళే, ఎల్లి, కాజ పెంటర్లలో 5,6 రూ. కనీస కూలిగా తీర్మానాలు చేయబడ్డాయి.

ప్రతి సమావేశములో కార్యాచరణ కమిటీలను చేసి, విస్తృత ప్రచారము గావించుటకు కార్యక్రమము వేసుకోబడింది. అన్ని కులాలలోని వ్యవసాయ కార్మికులు ఒక్కటిగా నిలబడి, ఒక్కొక్క గ్రామము నుండి 50 నుండి 250 మంది వరకు ఒక రోజు పనులు మానుకొని అందరూ రైతులు యింట్లకు వెళ్ళి, తమ సంఘ నిర్ణయము ప్రకారము కూలి యిమ్మని రైతులతో సంప్రదింపులు జరిపారు

రైతాంగములో కమ్యూనిస్టుపార్టీ బలంగా వున్న గ్రామాలలను, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్మాణంలోనున్న పటిష్ఠంగానూ, ఐక్యంగానున్న గ్రామాలలో రైతులే తమ నిర్ణయాన్ని సుఖంగా అమోదించి జేసుకుని, కనీసకూలి. స్త్రీ పురుషులకు 6, 8 రూపాయలను సాధించుకున్నారు. వక్కలగడ్డ, నడకుదురు పెంటరులోని 7 గ్రామాలు, గోగినేనిపాలెం, మంగళాపురం, ఇల్లపెనుమర్రు, ఎద్దనపూడిలాంటి గ్రామాలు

వ్యవసాయ కార్మికులలో పెద్ద చైతన్యం వచ్చుటచే, రైతులతో సంప్రదించి రేట్లు తేల్చుకొని, పనులకు వెళ్ళిన గ్రామాలు కొండవరం, మొవ్వ, పెదసనగలు, బార్లపూడి, విరుమోలు, మంత్రిపాలెం, పెద ముత్తేవి లాంటి గ్రామాలు ఈ గ్రామాలలో కనీసకూలి, స్త్రీ పురుషులకు 4, 5 లు. సాధించుకున్నారు

ఉద్యమ ప్రభావము తాలూకా అన్ని గ్రామాలమీద పడుచే, మిగతాగ్రామాలలో కనీస కూలి 4, 5 రూపాయలతో ప్రారంభమైంది. తాలూకాలో కొద్ది గ్రామాలలో మాత్రమే కనీసకూలి, స్త్రీకి, 3.00రూ॥లతో ప్రారంభమైంది. పురుషులకు 5 రూ. లన్న లేదు. కూలిరేట్లు సాధించుకోవాలనే చైతన్యముతో ఆయాగ్రామాలలో రైతులతో సంప్రదింపులు జరిపి, కూలిరేట్లు తేల్చుకొనవెళ్ళాలనే పట్టుదలతో 1 నుండి 3 రోజులవరకు పనులు మాని, కూలి తేల్చుకొని వెళ్ళిన గ్రామాలు కూడా వున్నాయి కూలి రేటు తేలకుండా తక్కువ కూలికి వెళ్ళినవారిని, చేలవద్దకు వెళ్ళి తక్కువ కూలికి వెళ్ళవద్దని నచ్చచెప్పి పనులు మాన్పించి తీసుకువచ్చిన సంఘటనలు మంత్రిపాలెం, పెదపూడి, మొవ్వ, బార్లపూడి, మంగళాపురం గ్రామాలలో జరిగాయి

ధాన్యంతోపాటు, దరలు విపరీతంగా పెరిగిపోవుటవల్ల, వ్యవసాయ కార్మికులు న్యాయమైన కూలి అడిగినప్పుడు రైతులలో కొందరు, మొండిగా పట్టుబట్టక, పానుటాలతో కొంత మేరకు కూలి పెంచిన పటనలు కూడా అక్కడక్కడా కనిపిస్తున్నవి.

ఈ సంవత్సరం ఈ ఉద్యమే లేకుండే, గత సంవత్సరం వల్లు పారంభ కూలి శ్రీకి రు. 1.00 నుండి, రు. 2 లు, పురుషులకు రు. 3 నుండి రు. 4 లతో ప్రారంభమయ్యేది. చైతన్యముకొద్దీ ఎక్కడికక్కడ ప్రక్కగ్రామాలకుపోయి తక్కువ కూలికి పోవద్దని, తోటి వ్యవసాయ కూలీలలో ప్రచారము గావించారు.

నడకుదురు, పెంటరు గ్రామాలలో సంఘ కార్యకర్తలు, పక్షపాతము లేకుండగా తుది కంటా కేంద్రీకరించి పనిచేయుటను, మంగళాపురము గ్రామములో వ్యవసాయ కార్మికుల సంఘ చైతన్యాన్ని యీ సందర్భములో అభినందించక తప్పదు.

కూలిరేట్లు యింకా పెరుగుతున్నాయి

తాలూకాలో వర్షాలు ఎక్కువగా కురియుట వల్ల, కాలువ నీటితోపాటు, పొలాలన్నీ ఒక్కసారి తడియటంతో, పలువైపుల పనులు ముమ్మరంగా సాగాయి. ప్రారంభములో సాధించుకున్న కనీస కూలికన్నా యింకా కూలిరేట్లు పెరుగుతున్నాయి.

న్యాయమైన కూలిరేట్లు సాధించుకొనుటకు సాగిన కృషిలో భాగంగానే అధికధరల విరోధక ఉద్యమం, గ్రామాలలో బొడిపోలలోకిరోలియ్యరు. 1-00కి అమ్మిందాలని, ప్రభుత్వము పత్తి డిక్రీ చేస్తే ఉద్యమాన్ని కూడా దీనితోపాటుపాటుగా కొడించి ప్రచారము చేసుకుంటూ జరిగింది

గత చాలా సంవత్సరాల అనంతరము, కూలిరేట్లకై వ్యవసాయ కార్మికులలో పెద్ద యెత్తున ప్రచారము తెనాలి మహాసభ ప్రభావము. దీనికి తోడు ఐక్య ఉద్యమ పిలుపు, తాలూకాలో వ్యవసాయ కార్మికులలో పెద్ద పూపునిచ్చింది. దాని ప్రభావముతో వరినాట్ల ప్రారంభ కనీస కూలి గణనీయంగా సాధించుకోగలిగారు.

దివి తా॥లో కూలి రేట్ల పెంపుదల ఉద్యమం

శ్రీ కారుమూరి దేవసుందర రావు

అధ్యక్షుడు

కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం

గోవిందరాజులు ప్రభృతుల అరెస్టు

శ్రీకాకుళం, జులై 16

శ్రీకాకుళం జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దారపు గోవిందరాజులు, పార్వతీపురం తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వాసుదేవ రెడ్డి, శ్రీ సోములు (కురపం) లను ఈ నెల 13 వ తేదీ రాత్రి ధర్మకీర్తిపురంలో పోలీసులు అరెస్టుచేశారు.

శ్రీ గోవిందరాజులు జ్వరంతో బాధపడుతున్నప్పటికీ పోలీసులు 14 మైళ్ళు నడిపించారు. ఆయన్ను డాక్టర్ దగ్గరకు తీసుకొనిపోవడం జరగలేదు.

బ్యాంకు సిబ్బంది ప్రదర్శన

ప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ పిలుపు ననుసరించి ఈ నెల 15 వ తేదీన ఇక్కడ బ్యాంకు ఎంప్లాయీస్ ప్రదర్శన జరిగింది

Raha REGD. PENS & BALL PENS

MANUFACTURED BY ASHOK TRADING CO.
35A, BOMBAY TIMBER MARKET
REAY ROAD, BOMBAY-10

REQUIRED STOCKISTS IN EVERRY CITY

టెండరు నోటీసు

దివత్తెనపల్లి డ్వాక్‌వార్డ్ క్లాస్ రిక్షా డ్రైవర్ల సహకార సంఘం, లి. నరసరావుపేట మరియు ఫిరంగిపురం డ్వాక్‌వార్డ్‌క్లాస్ రిక్షా డ్రైవర్ల సహకారసంఘం లి ఫిరంగిపురం సంఘముల ఉపయోగార్థం సంఘం ఒక్కింటికి సుమారు 10 రిక్షాలు సప్లయిచేయుటకు గాను 11-7-74 తేదీ లోపల ఆయా సంఘముల ప్రెసిడెంటుగార్లకు చేరునట్లుగా సీలువేసిన టెండర్లు పంపవలసినదిగా కోరడమైనది. టెండర్లు 20-7-1974 తేదీ ఉదయం 11 గంటలకు గుంటూరు డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసరుగారి సమక్షంలో తెరువబడి, యీ సంఘపు బోర్డువారిచే పరిశీలింపబడును. కారణము తెలుపకయే కొన్నిగాని, లేక అన్ని టెండర్లనుగాని నిరాకరించుటకు గాని, పాక్షికంగా అంగీకరించుటకుగాని యీ సంఘముల బోర్డువారికి అధికారము గలదు. టెండరు వివరములు ఆయా సంఘముల ప్రెసిడెంటుగార్లనుండి పొందవచ్చును.

వి. రాజారావు,
ప్రెసిడెంటు,
దివత్తెనపల్లి డ్వాక్‌వార్డ్‌క్లాస్ రిక్షాడ్రైవర్ల సహకార సంఘం, నరసరావుపేట.

ఎస్. ఆదం షరీఫ్,
ప్రెసిడెంటు,
దివ ఫిరంగిపురం డ్వాక్‌వార్డ్‌క్లాస్ రిక్షాడ్రైవర్ల సహకారసంఘం, ఫిరంగిపురం.

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు
రోగోర్ మరియు హెలియోటాక్స్

ఈ ఆధునిక కాస్త్రీయ క్రిమినాశనిలో మీ పత్తి, మిరప, కూరగాయలు మరియు వేడుశనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలదు-దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.

పూర్తి వివరాలకు వ్రాయండి:
రాల్లీస్ ఇండియా లిమిటెడ్
బిల్డింగ్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్
21 రెవెన్యూ స్ట్రీట్, బొంబాయి 400 001
మద్రాసు, కలకత్తా, లక్నో, నాగపూర్‌లలో బ్రాంచీలు

* మనుష్యులకు మరియు జంతువులకు నిరపాయకరం.

రేడియో

గురువారం జులై 18

శక 1896 ** ఆషాఢ 27

హైదరాబాద్ - ఎ

405.4 మీ. (7140 కిలో సై.)

6.10 భక్తిరంజని: శ్రీరామ నవమి, సంప్రదాయ కీర్తనలు: 7.15 సంస్కృత పఠనము, కిరాతార్జునీయం, కేశవసంధుల వరసింహశాస్త్రి: 7.30 అరిత సంగీతం: బృందగానం: 7.45 సంగీత సుధ: టి. పాడియ్య: ఎయిర్: 11.45 మాధ్యమిక పాఠశాలకు ఇంగ్లీషు పాఠం 7 వ తరగతికి: 12.00 సంగీత సుధ: ఎమ్ ఎల్. వసంతకుమారి: 1.10 చిత్రగీతి: నిజం చెపితే నవ్వుదు, భక్త, నీకు విజాయి సిద్ధోషి: 5.30 ఎ మద్దులేటన్న, 7.40 చిత్రగీతి: పూలరంగడు, అల్లా - పెళ్ళాం, కన్నకొడుకులు, పవిత్ర హృదయాలు: 8.15 లలిత సంగీతం: ఎ. వి. సూర్యకాంతి, 8.40 జానపద గేయాలు: 10.00 ఎ. మద్దులేటన్న: 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

6-05 భక్తిరంజని - దేశభక్తి గేయం, ఎకాంతసేవ. ఉపాసనా గీతాలు పన్నుల గీతాలు: 7-15 సంస్కృత పఠనము: 7.45 సంగీత శిక్షణ (బాలికల కు) 8.20 అన్నమాచార్య ఎ. సంకీర్తన: నాదస్వరం: ప్రసార సమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలకు (హైదరాబాద్‌నుండి రిలే): 12.05 తల్లవల్లి కృష్ణమూర్తి: 1.20 చిత్రతరంగిణి: రామరాజ్యం, మా అంటే మెంగను, అత మనవడు. 2.10 అన్నమాచార్య ఎ. సంకీర్తన: నాదస్వరం: 6.20 చిత్రతరంగిణి: బంగారు నాణు, మరుపురాని తల్లి, పుట్టిల్లు, మెట్టినిల్లు: 6-30 జానపద గేయాలు: 7.45 యువవాణి: లలిత సంగీతం: 8-25 యువవాణి: లలితసంగీతం: 11.00 తల్లవల్లి కృష్ణమూర్తి: 10.30 ప్రసార సమాప్తి.

కంభంపటణానికి రక్షిత నీటిపథకం

ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, జులై 15

ప్రకాశంజిల్లా కంభం పట్టణానికి రక్షిత మంచినీటిపథకం వెంటనే మంజూరు చేయాలని కోరుతూ రైతు సంఘ నాయకులు శ్రీ పూల సుబ్బయ్య, కంభం సర్పంచ్ శ్రీ ఎ. హెచ్. వెంకటనారాయణముఖ్యమంత్రికి ఒక మెమోరాండం సమర్పించారు.

త్వరితంగా పథకం అమలుజరిగేందుకు అవసరమైన నిధులు కేటాయించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

పథకం మంజూరుచేస్తామని, అమలు జరుపుతామని కూడా ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

అక్కడున్న చెరువును, పరిస్థితులను చూసేందుకు నెల్లిపంపుతానని కంభం సందర్శిస్తానని ముఖ్యమంత్రి తెలియజేశారు.

సమర్ సేన్‌చే పత్రాల సమర్పణ

ఢాకా, జులై 15 మహత్తరమైన సేవచేసినందు వల్లనే ఉభయదేశాలమధ్య ప్రయోజనాత్మకమైన, సహకార పూర్వకమైన స్నేహం నెలకొనిందని ఆయన అన్నారు.

శ్రీ సుబిమల్ దత్ స్థానంలో శ్రీ సేన్ ఢాకాలో భారత హైకమిషనర్‌గా నియమించబడ్డారు.

కొత్త టెలిఫోన్స్

విజయవాడకు

విజయవాడ, జులై 14

విజయవాడలో కొత్తగా టెలిఫోన్సు కావలసినవారికి మరో రెండు సంవత్సరాల వరకు అవకాశం లేదు.

ఇటీవల జరిగిన విజయవాడ ఫోన్సు డివిజన్ సలహాకమిటీలో యిది వెల్లడైంది. శ్రీ ఎం. వి. రామమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశములో కొత్తగా 210 మందికి టెలిఫోన్ కనెక్షన్లు మంజూరు చేసింది. ప్రస్తుతం అప్లికేషన్సు యిచ్చినవారిలో మరో 400 మందికి వెయిటింగ్‌లిస్టులో వుంటారు. 1975-1976 నాటికి మరో 400 లైన్సును సర్దుబాటుచేయాలని ఒక ప్రతిపాదన వున్నది. అది అమలు జరిగే అంత వరకు కొత్తకనెక్షన్లు యివ్వడం. విజయవాడ సెంట్రల్ ఎక్స్ఛేంజీలో 6160 కనెక్షన్లున్నాయి.

సుఖ శీతల జీవితానికి VOLTAS



అనుమతి పొందిన వోల్టాస్ డీలర్ వద్ద లభించుచున్నది:
శ్రీ రామా కార్పొరేషన్
ఏలూరురోడ్, విజయవాడ.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున